APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక

ఆంధ్ర జననాడు
ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా,
మండలాల వారిగా విలేఖర్లుగా పని చేయడానికి
అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు
సంప్రదించండి
89195 17176

సంపుటి :01 సంచిక : 134 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజీలు : 08, వెల. 1రూ/ ఆదివారం-24 - మే - 2026

PUBLISHED FROM ; ANANTAPUR KURNOOL KADAPA THIRUPATHI GUNTUR PRAKASAM VISAKHAPATNAM NELLURU EAST GODHAVARI

## ఏపీలో కొనసాగుతున్న ఎండ తీవ్రత - కృష్ణా జిల్లాలో అత్యధికంగా 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు




రాష్ట్రంలో కొనసాగుతున్న ఎండల ప్రభావం

13 జిల్లాలోని 95 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు

ఆదివారం పలు ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం

అమరావతి : : రాష్ట్రంలో ఎండల ప్రభావం కొనసాగుతోంది. రెండ్రోజుల క్రితంతో పోల్చి చూస్తే తీవ్రత తగ్గినప్పటికీ, ఇవాళ (శనివారం) కూడా పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కృష్ణా జిల్లా కానుమోలులో అత్యధికంగా 45.8 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా మిగతా..2లో

## యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా.. బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్



బీఆర్ఎస్ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని..

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని మండిపడ్డారు.

హైదరాబాద్, మే 23: బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. మిగతా..2లో

## ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు





- క్లస్టర్ల స్థాయిలో వర్చువల్‌గా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ
- 'స్త్రీ శక్తి మహానాడు' థీమ్‌తో కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులను ఏకం చేసి, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు
- మహానాడు విజయవంతానికి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం

## ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని

# ఆరోగ్య పథకం ప్రారంభం

- చిత్తూరు జిల్లా కంద్రిగలో సంజీవని కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- హారమే ఔషధం, వంటగది ఒక ఔషధశాల అని ఉద్ఘాటన
- రాష్ట్రంలో వైద్యరంగానికి రూ. 19,305 కోట్లు కేటాయించామని వెల్లడి
- నీటి సంరక్షణతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు, పచ్చదనం పెరిగాయని వివరణ
- సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి క్యాలెండర్ విడుదల చేశామని స్పష్టం



అమరావతి: "ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కంద్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సీఎం వివరించారు. "రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యాధులు రాకముందే గుర్తించి, నివారించేందుకు మిగతా..2లో

## ప్రజలకు అలర్ట్ - వచ్చే 3 గంటల్లో బలమైన ఈదురుగాలులతో వర్షాలు



- అల్లూరి, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం
- వచ్చే మూడు గంటల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ

అమరావతి : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గాని వాన బీభత్సం సృష్టించే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వచ్చే మూడు గంటల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, విజయనగరం జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మిగతా..2లో

## 10 ఏళ్ల బాలిక హత్యా ఘటన.. స్పందించిన సీఎం విజయ్




- తమిళనాడులో దారుణ ఘటన చోటుచేసుకుంది.
- సరుకుల కోసం బయటకు వెళ్లిన 10 ఏళ్ల బాలిక హత్యకు గురైంది.
- ఈ ఘటనపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ స్పందించారు.
- ఇలాంటి ఘటనలను సహించబోమని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రధాని మోదీతో అమెరికా విదేశాంగ మంత్రి సమావేశం..!

- భారత్‌కు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ..
- వారు చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు.
- భారత పర్యటనలో భాగంగా మే 26న ఢిల్లీలో జరగనున్న క్వాడ్ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశంలో రూబియో పాల్గొననున్నారు.



ఢిల్లీ : నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో .. ప్రధాని నరేంద్ర మోదీ తో సమావేశమయ్యారు. సేవా తీర్థ్ లో సుమారు గంటకుపైగా వీరి సమావేశం కొనసాగింది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో ఇరుదేశాల సహకారాన్ని మరింత పెంపొందించడంపై వారు చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అదేవిధంగా వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌ను ముందుకు నడిపించే మార్గాలపైనా ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. శనివారం ఉదయం అమెరికా నుంచి నేరుగా కోల్‌కతా చేరుకున్న రూబియో.. మిగతా..2లో

## భవిష్యత్ లో యుద్ధాలు కేవల సరిహద్దుకే

# పరిమితం కావు

- భూభాగం, సముద్రం, గగనం, సైబర్, కాగ్నిటివ్ రంగాల్లో ఏకకాలంలో యుద్ధాలు
- కృత్రిమ మేధ, డ్రోన్లు, రోబోటిక్స్ భవిష్యత్ యుద్ధాల రూపురేఖలు మార్చుతున్నాయి
- వేగం, సాంకేతికతే విజయాన్ని నిర్ణయిస్తాయని స్పష్టం- సీడీఎస్ కీలక వ్యాఖ్యలు




ఢిల్లీ : భవిష్యత్ యుద్ధాలు సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా మల్టీ-డొమైన్ విధానంలో జరుగుతాయని భారత సాయుధ దళాల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యానించారు. భూభాగం, సముద్రం, గగనం మాత్రమే కాకుండా సైబర్, కాగ్నిటివ్ వార్‌ఫేర్ వంటి రంగాలు కూడా యుద్ధాల్లో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక యుద్ధాలు ఇకపై కేవలం సైనిక బలం, సంప్రదాయ ఆయుధాలు లేదా ప్లాట్‌ఫామ్ ఆధారిత ఆపరేషన్లతో మాత్రమే పరిమితం కావని స్పష్టం చేశారు. శనివారం మహారాష్ట్రలోని అహిల్యానగర్ జిల్లాలో ఒక రక్షణ తయారీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో

## భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర కీలకం




- ఐసీఏఐ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్
- చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచన
- సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని ఆకాంక్ష

హైదరాబాద్: భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో చార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) పాత్ర అత్యంత కీలకంగా మారుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ, చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచించారు. సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని వ్యాఖ్యానించారు.

## యాదగిరిగుట్ట క్షేత్రంలో రూ.99.55 కోట్లతో చేపట్టే

# పనులకు సీఎం శంకుస్థాపన

- యాదగిరిగుట్ట క్షేత్రాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- యాదగిరిగుట్టలో 15 ఎకరాల్లో వేదపాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో సంప్రదాయ వేద విద్యను బోధించే గురుకులం ఏర్పాటవ్వనుంది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయనగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నటువంటి వేద పాఠశాల భవనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. మొత్తంగా రూ.100 కోట్లతో చేపట్టే పనులకు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. వచ్చే రెండేళ్లలో వేదపాఠశాల నిర్మాణం పూర్తిచేసి తరగతులు ప్రారంభించనున్నారు. దీంతో పాటు మెట్లమార్గానికి పైకప్పు, మాడ వీధులకు మెట్లు, దీక్షాపరుల మండలం పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. సీఎం పర్యటన సందర్భంగా అధికారులు పకడ్బందీ ఏర్పాటు చేశారు. జగద్గురు సమక్షంలో వేద పాఠశాలకు భూమిపూజ : యాదగిరిగుట్ట వెళ్లిన ముఖ్యమంత్రి రేంత్ రెడ్డి 100 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో మిగతా..2లో

## వికసిత భారత్ లక్ష్యంలో యువతదే కీలక పాత్ర




- ★ 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.
- ★ ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు.

హైదరాబాద్, మే 23: దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు.

మొదటి పేజి తరువాయి

## ప్రధాని మోదీతో అమెరికా విదేశాంగ మంత్రి సమావేశం..!

మదర్ థెరీసా స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీని సందర్శించారు. సతీమణి జీనెట్‌తో కలిసి అక్కడికి వెళ్లిన ఆయన థెరీసాకు నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవా తత్వాన్ని కొనియాడుతూ 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. భారత పర్యటనలో భాగంగా మే 26న ఢిల్లీలో జరగనున్న క్వాడ్ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశంలో రూబియో పాల్గొననున్నారు. ఈ కూటమిలో భారత్ సహా ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా భాగస్వాములుగా ఉన్నాయి.

## యాదగిరిగుట్ట క్షేత్రంలో రూ.99.55 కోట్లతో చేపట్టే పనులకు సీఎం శంకుస్థాపన

యాదగిరి గుట్టకు వెళ్లిన సీఎం ముందుగా కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం జగద్గురు పర్యవేక్షణలో వేదమంత్రోచ్చరణల నడుమ వేద పాఠశాలకు శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. వేదపాఠశాలను రూ.43 కోట్ల వ్యయంతో 15 ఎకరాల్లో నిర్మించనున్నారు. ఇందులో 300 మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసించే విధంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. వేద పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బోధనతో పాటు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించనున్నారు. అత్యాధునిక గోశాలతో పాటు యజ్ఞశాల, యాగశాలలు సైతం నిర్మించనున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న వేదపాఠశాలలో కంచి కామకోటి పీఠం పర్యవేక్షణలో బోధన చేపట్టనున్నారు. రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదంతోపాటు ఆగమ శాస్త్రాన్ని అధ్యయనం చేసేందుకు వీలు కల్పించి విద్యార్థులకు పట్టాలు అందించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన : యాదగిరిగుట్ట ఆలయానికి సంబంధించిన అనుబంధ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. 9 కోట్ల 86 లక్షలతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం, కోటి 41 లక్షలతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పైకప్పు నిర్మాణం, కోటి 34 లక్షలతోతో రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణంతోపాటు డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణాలకు రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం టెంపుల్ సిటీ నుంచి ఆలయ కొండపైకి వెళ్లి లక్ష్మీనరసింహ స్వామి వారిని సీఎం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు : దర్శనం తర్వాత సీఎం హైదరాబాద్‌కు వెళ్లారు. ముఖ్యమంత్రి వెంట శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 10 ఏళ్ల బాలిక హత్యా ఘటన.. స్పందించిన సీఎం విజయ్

కోయంబత్తూరు, మే 23: తమిళనాడులో దారుణ ఘటన చోటుచేసుకుంది. సరకుల కోసం బయటకు వెళ్లిన 10 ఏళ్ల బాలిక హత్యకు గురైంది. గురువారం సాయంత్రం కనిపించకుండా పోయిన బాలిక.. శుక్రవారం శవమై కనిపించింది. సూలూరు ప్రాంతంలోని కన్నంపాలయం సరస్సు సమీపంలో శుక్రవారం గాయాలతో బాలిక మృతదేహం లభ్యమైంది. ఆమెను అపహరించి, ఆ తర్వాత హత్య చేశారనే ఆరోపణలపై పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ స్పందించారు. ఇలాంటి ఘటనలను సహించబోమని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కోయంబత్తూరు జిల్లా సూలూరు ప్రాంతంలోని తన ఇంటి దగ్గర సరకులు కొనడానికి బాలిక బయటకు వెళ్లింది. అదే సమయంలో నిందితులు బాలికను అపహరించి, ఆ తర్వాత హత్య చేశారని పోలీసులు తెలిపారు. నిందితులను కార్తీక్, మోహన్ రాజ్‌గా గుర్తించారు. ఈ ఘటన అనంతరం, బాలిక తల్లిదండ్రులు, బంధువులు న్యాయం కోరుతూ సూలూరు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ స్పందిస్తూ.. 'కోయంబత్తూరులో 10 ఏళ్ల బాలిక హత్యా ఘటన తీవ్ర దుఃఖాన్ని, దిగ్భ్రాంతిని కలిగించింది. ఇలాంటి అమానుషమైన, క్షమించరాని నేరపూరిత చర్యలను మన సమాజంలో ఎన్నటికీ సహించలేం. నిందితులను కఠినంగా శిక్షిస్తాం' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రి నుంచి హామీ లభించే వరకు మార్చురీ నుంచి మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు బాధితురాలి కుటుంబం నిరాకరించిన నేపథ్యంలో సీఎం విజయ్ పై విధంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తును సమీక్షించేందుకు తమిళనాడు పోలీస్ డైరెక్టర్ జనరల్ సందీప్ రాయ్ రాథోర్ కోయంబత్తూరుకు హుటాహుటిన చేరుకున్నారు. శాంతిభద్రతల పరిస్థితిపై టీవీకే ప్రభుత్వాన్ని డీఎంకే నేతలు విమర్శించడంతో ఈ కేసు రాజకీయ మలుపు తిరిగింది. ఈ నేపథ్యంలో టీవీకే నాయకులు ఆసుపత్రిలో ఉన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి ఎం.ఎస్. సంపత్ ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించి బాధితురాలి కుటుంబాన్ని కలిశారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ, తాను ఈ కేసుపై ముఖ్యమంత్రితో మాట్లాడానని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. నిందితులకు అత్యంత కఠిన శిక్ష విధిస్తామని ఆయన అన్నారు.

## వికసిత భారత్ లక్ష్యంలో యువతదే కీలక పాత్ర

ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు.

### స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు శిక్షణ..

స్టార్టప్స్, యూనికార్న్స్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.


### అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్...

భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

## భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర కీలకం

ప్రస్తుత కాలానుగుణంగా కృత్రిమ మేధ (ఏఐ)ని వృత్తిలో భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. మున్ముందు పన్నులు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో సీఏల అవసరం చాలా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని మరవకూడదని సూచించారు.

## యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా.. బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్



తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలా? వద్దా? హరీశ్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపట్టారు.

# ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ఆరోగ్య పథకం ప్రారంభం

మొదటి పేజి తరువాయి



ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు. గత జూలైలో కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, మార్చి 15 నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19.75 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా 42 రకాల వైద్య పరీక్షలను ప్రజల ఇళ్ల వద్దే నిర్వహించి, రిపోర్టులు అందిస్తామన్నారు. డాక్టర్ అపాయింట్‌మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా వైద్య సలహాలు, వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ వంటి సేవలు అందిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే ఏఐ డాక్టర్ ద్వారా కూడా వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఒక ఏఐ డాక్టర్ ఉంటాడని స్పష్టం చేశారు. వైద్య ఖర్చుల భారం నుంచి కుటుంబాలను గట్టెక్కించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది వైద్యరంగానికి రూ.19,305 కోట్లు కేటాయించామని, 15వ ఆర్థిక సంఘం నుంచి దేశంలోనే అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు సాధించామని గుర్తుచేశారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల విలువైన వైద్యం, ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25 లక్షల వరకు ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటామని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సీఎం అన్నారు. సమర్థ నీటి నిర్వహణతో భూగర్భ జలాలను పెంచగలిగామని, దీనికి అన్నమయ్య జిల్లానే నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం చర్యలతో అక్కడ భూగర్భ జలాలు 8.5 మీటర్లు పెరిగి, పచ్చదనం పెరిగిందన్నారు. రాష్ట్రమంతా తీవ్ర ఉష్ణోగ్రతలు ఉంటే, అన్నమయ్య జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గాయని, పిడుగురాళ్లలో 49 డిగ్రీలు నమోదైతే, అన్నమయ్యలో 40 డిగ్రీలే ఉందని నివేదికలను ఉటంకించారు. సాగునీటి ప్రాజెక్టులపై సంకల్పంతో పనిచేస్తున్నామని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తామో క్యాలెండర్ విడుదల చేశామని చంద్రబాబు తెలిపారు. నీవా పనులు పూర్తిచేసి పూతలపట్టు మీదుగా చిత్తూరు వరకు కృష్ణా నీటిని తెస్తామని, కల్యాణి డ్యాంకు కూడా నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. గాలేరు-నగరి, మల్లెమడుగు, సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్ వంటి ప్రాజెక్టుల పూర్తికి గడువులను ప్రకటించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పనిచేస్తామని స్పష్టం చ ప్రధాని మోదీతో అమెరికా విదేశాంగ మంత్రి సమావేశం..!

# భవిష్యత్ లో యుద్ధాలు కేవల సరిహద్దుకే పరిమితం కావు

మొదటి పేజి తరువాయి



పాల్గొన్న జనరల్ అనిల్ చౌహాన్ ఈమేరకు వ్యాఖ్యానించారు. కృత్రిమ మేధ (ఏఐ), డ్రోన్లు, రోబోటిక్స్, సైబర్ సిస్టమ్స్, అటోనమస్ ప్లాట్‌ఫామ్స్, అంతరిక్ష సాంకేతికతలు భవిష్యత్ యుద్ధాలకు నిర్ణయాత్మక రూపం ఇస్తాయని తెలిపారు. రానున్న రోజుల్లో సాంకేతికత, వేగం, ఆవిష్కరణలే విజయవంతమైన సైనిక ఆపరేషన్లను నిర్ణయిస్తాయని సీడీఎస్ తెలిపారు. భవిష్యత్‌లో యుద్ధభూములు కేవలం భౌగోళిక ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావని, సమాచార నెట్‌వర్క్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్‌లు, సైబర్ మౌలిక వసతులు కూడా యుద్ధరంగాలుగా మారతాయని ఆయన హెచ్చరించారు. ఏ దేశం వేగంగా సాంకేతిక ఆవిష్కరణలు చేస్తుందో, రక్షణ ఉత్పత్తిని త్వరగా పెంచుతుందో, అలాగే తమ సాయుధ దళాలను కొత్త పరిస్థితులకు వేగంగా అనుగుణంగా మార్చుకుంటుందో ఆ దేశానికే వ్యూహాత్మక ఆధిక్యం లభిస్తుందని జనరల్ చౌహాన్ అన్నారు.

### వారిదే భవిష్యత్తు

విశ్వాసానికి, ఆధ్యాత్మికతకు కేంద్రంగా పేరుగాంచిన షిర్డీ, నేడు రక్షణ రంగ తయారీ, సాంకేతిక ఆవిష్కరణలు, జాతీయ భద్రతకు కేంద్రంగా ఆవిర్భవించనుందని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలన్న లక్ష్యం దిశగా ఎన్ఐబీఈ షిర్డీ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంప్లెక్స్ ముందడుగు వేయనుందని తెలిపారు. 'విక సిత్ భారత్' నిర్మాణానికి ఇంజినీరింగ్ విద్యార్థులను, యువ ఆవిష్కర్తలు ముందుకు రావాలని చౌహాన్ కోరారు. "మార్పును సృష్టించే వారిదే భవిష్యత్తు. మీరే భారతదేశపు శక్తి. మీరే వికసిత్ భారత్ రూపశిల్పులు. ఎప్పుడూ ఒకటి గుర్తుంచుకోండి, సరైన మార్గంలో పయనించడం వల్ల తాత్కాలిక ఎదురుదెబ్బలు, కొన్ని ఒడిదుడుకులు ఎదురుకావచ్చు. కానీ అవన్నీ జీవితంలో సహజమే. దారిలో వచ్చే మలుపు, ఆ దారికి అంతం కాదు" అని ఆయన అన్నారు. ప్రైవేట్ రక్షణ రంగ విశ్వాసానికి నిబే గ్రూప్ ఒక ఉదాహరణ ఇదిలా ఉండగా, రక్షణ ఉత్పత్తిలో భారత్ సాధించిన పురోగతిని హైలైట్ చేస్తూ, దేశీయ రక్షణ తయారీ దాదాపు రూ. 1.27 లక్షల కోట్ల రికార్డు స్థాయికి చేరుకుందని సీడీఎస్ పేర్కొన్నారు. అలాగే, రక్షణ ఎగుమతులు రూ. 38,000 కోట్లు దాటాయని, భారత రక్షణ ఉత్పత్తులు ఇప్పుడు 100కు పైగా దేశాలకు చేరుతున్నాయని ఆయన తెలిపారు. క్షిపణి వ్యవస్థలు, మందుగుండు సామగ్రి, స్వయంప్రతిపత్తి గల ప్లాట్‌ఫారమ్‌లు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో 'నిబే గ్రూప్ ' చేస్తున్న కృషిని ఆయన ఉదహరించారు. భారత ప్రైవేట్ రక్షణ రంగంపై పెరుగుతున్న విశ్వాసానికి నిబే గ్రూప్ ఒక అద్భుతమైన ఉదాహరణ అని అభివర్ణించారు. మరోవైపు, ఏ దేశానికైనా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని ఉత్పత్తి చేసే సామర్థ్యం అవసరమని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్ డీఓ) ఛైర్మన్ సతీశ్ కామత్ అన్నారు. ఐదు లక్షల 155 ఎంఎం ఆర్టిలరీ షెల్స్‌ను ఉత్పత్తి చేసే ఇలాంటి ప్లాంట్ దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడంలో దోహదపడుతుందని కామత్ అభిప్రాయపడ్డారు. ఈ సదుపాయం, అత్యంత కీలకమైన రంగంలో దేశాన్ని 'ఆత్మనిర్భర్' (స్వయం సమృద్ధి)గా మార్చడంలో సాయపడుతుందని తెలిపారు. ఇక, షిర్డీలోని నిబే రక్షణ ఉత్పత్తి సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా హాజరయ్యారు .

# ప్రజలకు అలర్ట్ - వచ్చే 3 గంటల్లో బలమైన ఈదురుగాలులతో వర్షాలు

మొదటి పేజి తరువాయి



వర్షం పడినప్పుడు చెట్లు, స్తంభాలు, హోర్డింగ్‌ల కింద నిలబడవద్దని సూచించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. రాష్ట్రమంతా భానుడి భగభగలకు మండిపోతుంటే మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఉదయం నుంచి తీవ్రమైన వడగాలులతో జనం అల్లాడిపోగా... సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. దాదాపు అరగంట పాటు ఎడతెరిపి లేకుండా ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. పలు గ్రామాలలో ఈదురుగాలులకు భారీ చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల ఇళ్లు దెబ్బతిన్నాయి. ముకుందరాజుపేటలో ఇంటిపైకప్పు రేకులు పడి ఇద్దరు మహిళలు గాయపడ్డారు. మామిడి, అరటి వంటి ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందంటూ రైతులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్డుకు అడ్డంగా : నిన్న(శుక్రవారం) అనంతపురం నగరంలో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి కొన్ని ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం దాదాపు గంట పాటు కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో మురుగు రోడ్డుపైకి చేరి వాహన రాకపోకలు స్తంభించాయి. విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో విద్యుత్ అధికారులు ఉదయాన్నే ఆయా ప్రాంతాలకు చేరుకొని మరమ్మతులు చేపట్టారు. నగరపాలక సంస్థ అధికారులు కూలిన చెట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. తీవ్ర ఎండలతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు రాత్రి కురిసిన వర్షం కాస్త ఉపశమనాన్ని కలిగించింది. అయితే ఎక్కడా ప్రాణ నష్టం జరగలేదు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్డుకు అడ్డంగా ఏర్పడ్డాయి. కడప జిల్లా పులివెందుల మండలంలో కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టం కలిగించింది. వందల ఎకరాల్లోని అరటి తోట నేలవాలింది. చేతికి వచ్చిన పంట రాకాసి గాలులకు నేలమట్టం కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు పెట్టుబడి పెట్టి నష్టపోయిన తమకు ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షం పడింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కరెంటు స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉరుములు, మెరుపులతో గాలివాన: నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంలో వాతావరణం ఒక్కసారిగా మారడంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు. పగలు భగ్గుమంటున్న ఎండ వేడి నుంచి ఉపశమనం కోసం ఎదురుచూస్తుంటే అకస్మాత్తుగా పెద్ద శబ్దంతో కూడిన ఉరుములు, మెరుపులతో గాలివాన బీభత్సం సృష్టించింది. దీంతో విద్యుత్ స్తంభాలు రోడ్లకు అడ్డంగా పడటం, నేలకొరిగిన చెట్లుతో రాకపోకలు స్తంభించాయి. విద్యుత్ సరఫరాతో ఆగిపోవడంతో గర్భిణీలు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న పొగాకు చెక్కులు తడిసి ముద్దయ్యాయి. దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు.

# ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు

మొదటి పేజి తరువాయి



అమరావతి : తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడును ఈసారి క్లస్టర్ల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో, కలిసికట్టుగా విజయవంతం చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. హైబ్రిడ్ విధానంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న మహానాడు సన్నాహకాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్ ఇంఛార్జ్‌లతో ఆయన ఆన్‌లైన్ ద్వారా సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈసారి మహానాడును 'స్త్రీ శక్తి మహానాడు' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నామని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

### హైబ్రిడ్ విధానంలో నిర్వహణ

వాస్తవానికి ఈసారి మహానాడును నెల్లూరులో అత్యంత ఘనంగా మూడు రోజుల పాటు నిర్వహించాలని పార్టీ భావించింది. అయితే, అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ఇంధన పొదుపు చర్యలు చేపట్టాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునకు స్పందించి, ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడును రెండ్రోజులు నిర్వహించాలని నిర్ణయించినట్లు లోకేశ్ వివరించారు. దీని ప్రకారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ కేంద్రాల్లో వర్చువల్‌గా మహానాడు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో ఎల్ఈడీ టీవీ, స్పీకర్లు వంటి సాంకేతిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

### క్లస్టర్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం


ఈ మహానాడును క్లస్టర్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఒక మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని లోకేశ్ అన్నారు. "క్లస్టర్ ఇంఛార్జ్‌లకు ఎక్కువ బాధ్యత ఇవ్వాలన్నది పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశం. ఈ వ్యవస్థ ద్వారానే మనం ముందుకు వెళ్లాలి" అని ఆయన పేర్కొన్నారు. క్లస్టర్ పరిధిలోని కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) నుంచి బూత్ ఇంఛార్జ్‌లు, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల సభ్యుల వరకు అందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. హాజరును 'మై టీడీపీ' యాప్ ద్వారా నమోదు చేయనున్నట్లు తెలిపారు.

### స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో, త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని లోకేశ్ గుర్తుచేశారు. ఇందుకు మహానాడును ఒక వేదికగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీలో వ్యక్తులు శాశ్వతం కాదని, వ్యవస్థే శాశ్వతమని, ఆ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకే క్లస్టర్ ఇంఛార్జ్‌లకు అవకాశం కల్పించామని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి పనితీరును 'మై టీడీపీ' యాప్ ద్వారా గుర్తిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లతో సమన్వయం చేసుకుంటూ, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి మహానాడును చారిత్రాత్మక విజయంగా నిలపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, జోనల్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఏపీలో కొనసాగుతున్న ఎండ తీవ్రత - కృష్ణా జిల్లాలో అత్యధికంగా 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

మొదటి పేజి తరువాయి



మాకవరపాలెంలో 45.5 డిగ్రీలు చొప్పున నమోదైంది. 13 జిల్లాలోని 95 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రేపు (ఆదివారం) ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. అలాగే రేపు మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45-46 డిగ్రీల వరకు, మన్యం, అల్లూరి, పోలవరం, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 42-44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. ఒక్కరోజే 21 మంది మృతి : వడదెబ్బ ప్రభావంతో నిన్న(శుక్రవారం) ఒక్కరోజే రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 21 మంది మరణించారు. విజయవాడలోనే 10 మంది మృతి చెందారు. వడదెబ్బ వల్లే వీరిలో చాలామంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. వీరిలో రెండు మృతదేహాలు సాధారణ పౌరులవి కావడంతో వాటిని గుర్తించారు. మిగతా ఎనిమిది మంది గుర్తు తెలియని యాచకులని తెలిసింది. గత రెండు రోజుల నుంచి రాష్ట్రం అగ్ని గుండంలా మారింది. అయితే నిన్న(శుక్రవారం) మాత్రం కాసింత ఊరట కలిగించింది. ఒక్కసారిగా నాలుగు డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత తగ్గింది. అయినప్పటికీ ఉక్కపోతతో మాత్రం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులోనైతే దాదాపు 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక అనకాపల్లి జిల్లా దేవరాపల్లి, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో 44.7 డిగ్రీలుగా నమోదైంది. 15 జిల్లాల పరిధిలోని 67 మండలాల్లోని 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండల తీవ్రతను చూస్తే బుధవారం వరకు ఉండొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఈ సందర్భంగా వెల్లడించింది. వాతావరణంలో అనూహ్యమైన మార్పులు: ప్రధానంగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణంలో పలు మార్పులు వచ్చి అకాల వర్షాలు కురిస్తే దాని ప్రభావం కొద్ది సమయమే ఉంటుంది. మళ్లీ ఎండ తీవ్రత పెరిగినట్లయితే తేమగాలి వాతావరణంలో మిళితమై ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. అదే విధంగా ఎల్ నినో ప్రభావం మూలంగా ఈ సంవత్సరం వర్షాలు తక్కువగానే ఉండే పరిస్థితులుండటం గమనార్హం. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యన అత్యవసరమైతేనే గానీ బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. ఎండదెబ్బ తగిలినా నిస్సత్తువ అనిపించినా కొన్ని రోజుల తర్వాత దాని ప్రభావం శ్వాసకోశ, మూత్రపిండాల సమస్యతో బయటపడే అవకాశాలున్నాయని నిపుణులంటున్నారు. ప్రతి ఒక్కరు ఈ అధిక ఉష్ణోగ్రతల వేళ తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉందని సూచిస్తున్నారు.

# సంపాదకీయం

## ముసుగులు తొలగిన మతతత్వం!

'వారు నాకు ఓటు వేయలేదు. వారి బాగోగులకు నేను బాధ్యత వహించను' పశ్చిమ బెంగాల్ శాసనసభకు కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే రితేశ్ తివారీ అన్న మాటలవి. ఈ ఉద్ఘాటన మానవ ధర్మ ప్రేరితమేనా? ఒక్క క్షణం ఆలోచించండి. ఆ మాటల్లోని అనైతికత, దుర్మార్గం అర్థమవుతుంది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధి అలా మాట్లాడవచ్చునా? పరిపాలన, పౌరసత్వ హక్కులు ఇప్పుడు మతపరమైన ఓటింగ్ సరళిపై ఆధారపడి ఉన్నాయని ఆ ప్రజాప్రతినిధి ప్రభావశీలంగా సూచించడమే కాదూ ఆ ప్రకటన? ముస్లింలు తనకు ఓటు వేయనప్పుడు తాను ప్రాతినిధ్యం వహించేందుకు వారు సరైన అర్హులు కారని ఆ బెంగాలీ ఎమ్మెల్యే ఆ మాటలతో చెప్పకనే చెప్పాడు. రవీంద్రుడి ఆత్మ క్షోభించి ఉంటుంది. విశాల భారతావని ఆ మహాకవిని మరచిపోనట్లయితే కొత్త 'ప్రజాప్రతినిధి' కుత్సిత పలుకులకు భగ్గుమనేది కాదూ? అలా జరగలేదు! ఇదే, బహుశా, ఈ బెంగాల్ ముచ్చటలోని అత్యంత ఆందోళనకరమైన విషయం. వర్తమాన భారతదేశంలో నేడు మనం కంటున్నవీ వింటున్నవీ కేవలం మతతత్వ రాజకీయాలు కావు. అవి ఇంతకు ముందు కూడా ఉన్నాయి. ఇప్పుడు మనం చూస్తోంది మతతత్వ రాజకీయాల సర్వవ్యాపకత్వం. అవును, అవి సర్వసాధారణమైపోయాయి. ఆ బెంగాలీ అన్న మాటలను గతంలో ఎవరైనా వదరి ఉంటే వారి రాజకీయ జీవితాలకు అవి భరతవాక్యాలు అయివుండేవి. అయితే ఇప్పుడు అవి కేవలం ఎన్నికల ప్రలాపమని, పట్టించుకోవల్సినంత ముఖ్యమైనవి ఏ మాత్రం కావని కొట్టివేస్తున్నారు! మత ప్రాతిపదికన ప్రజలను సమీకరించేందుకు రాజకీయులు ఇంకెంత మాత్రం సంకోచించడం లేదు. గతంలో గోప్యంగా చేసిన ఆ పనిని ఇప్పుడు బాహాటంగా అడ్డూ అదుపులేని రీతిలో నిస్సంకోచంగా చేస్తున్నారు. అందుకే కాబోలు భారత జాతీయ కాంగ్రెస్‌ను 'కొత్త ముస్లిం లీగ్' అని కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు అభివర్ణించారు. రిజిజు వ్యాఖ్య వెనుక ఉన్న వాదన ఏమిటో నిశితంగా చూద్దాం. అసోం, బెంగాల్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు అందరూ దాదాపుగా ముస్లిం అభ్యర్థులే అయినందున కాంగ్రెస్ ఒక మతతత్వ పార్టీగా పరిణమించింది. అవును, అసోంలో ఎన్నికైన 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో 18 మంది ముస్లింలే. అలాగే బెంగాల్‌లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు ఇరువురూ ముస్లింలే. సరే, కేరళలో కాంగ్రెస్ మిత్రపక్షం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఎన్నికల్లో జయాపజయాలను ప్రభావశీలంగా నిర్ణయించే రాజకీయ శక్తి. అయితే కాంగ్రెస్‌ను మతతత్వ పార్టీగా నిందిస్తున్నవారు ఒక వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు 650 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో అత్యధికులు ముస్లిమేతరులే. అయినప్పుడు కాంగ్రెస్ మతతత్వ పార్టీ ఎలా అయింది? ఆ ప్రశ్నకు సమాధానం అంక గణితంలో కాకుండా రాజకీయ సందేశం ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు చేసే ప్రసంగాలు, ప్రకటనలు సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారం లో ఉన్నది. ముస్లింల రాజకీయ ప్రాతినిధ్యాన్ని అనుమానాస్పదం చేయడమే అసలు లక్ష్యం. ప్రధానస్రవంతి ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులుగా ముస్లిం అభ్యర్థులు చెప్పుకోదగిన సంఖ్యలో ఎన్నికైనప్పుడు సదరు పార్టీపై మతతత్వ పార్టీ అనే ముద్ర వేయడమే అటువంటి వ్యాఖ్యలు చేసేవారి అభీష్టం. మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యాన్ని చట్టవిరుద్ధం చేయడం, మెజారిటీ వర్గ ఆధిపత్యాన్ని జాతీయ వాదంగా చూపడమే రిజిజు వ్యాఖ్య పరమార్థం. ఈ రాజకీయ విలోమం చాలా చాలా ప్రమాదకరమైనది. బెంగాల్‌లో సువేందు అధికారి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన హిందువులకు బీజేపీకి ఓటువేయమని బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. గెలిచిన తరువాత వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే ఏ ప్రతిపక్ష నాయకుడు అయినా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ముస్లిం ఓటర్లకు తమ పార్టీకి ఓటువేయమని విజ్ఞప్తి చేసి ఉంటే ఏమయివుండేది? లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత హిందువులపైనే ఎందుకు మోపుతున్నారని పలువురు తరచు ప్రశ్నిస్తున్నారు. ముస్లిం ఓటర్లు ప్రధానంగా ముస్లిం అభ్యర్థులకే ఎందుకు ఓటు వేస్తున్నారు? ముస్లిం ఓటర్లు అత్యధికంగా ఉన్న నియోజకవర్గం నుంచి హిందూ అభ్యర్థి విజయం సాధించగలడా? ఇవి న్యాయబద్ధమైన ప్రశ్నలే. వీటికి సమాధానం ఒక రాజకీయ వాస్తవాన్ని గుర్తించడంలో ఉన్నది: భారత జనాభాలో హిందువులు 80శాతంగా ఉన్నారు. పరిపూర్ణ భద్రతా భావంతో నిండు ఆత్మ విశ్వాసంతో ఉన్న మెజారిటీ హిందువులు మాత్రమే దేశం మెజారిటేరియన్ జాతీయవాదంలోకి జారిపోకుండా నివారించగలరు. సరే, లౌకికవాదం బలహీనపడడం బీజేపీతో మాత్రమే ఆరంభమయిందా? అలా భావించడం, ఆ సంక్షోభానికి ఆ పార్టీనే తప్పుపట్టడమంటే ఆత్మ వంచన చేసుకోవడమే అవుతుంది. లౌకికవాద పార్టీలుగా పరిగణన పొందుతున్న రాజకీయ పక్షాలు రెండు చారిత్రక తప్పిదాలకు పాల్పడ్డాయి. ముస్లింల సామాజిక పురోగతి, ఆర్థికాభ్యుదయానికి చిత్తశుద్ధితో కృషి చేయకుండా వారిని తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ ఓటు బ్యాంకుగా చూడడం మొదటి చారిత్రక నేరం. మితవాద ముస్లిం మతాచార్యుల ఒత్తిడికి లొంగిపోయి షాబానో కేసు తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడమైనా, లేదా ప్రాంతీయ పార్టీలు తమ ప్రతీకాత్మక రాజకీయాల ద్వారా ముస్లింల అభద్రతా భావాన్ని స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడమైనా ముస్లింలకు తరచు పంపుతున్న సందేశం: మాకు ఓటు వేయండి. మిమ్ములను హిందూ మితవాదుల నుంచి సంరక్షిస్తాం. సంరక్షణ రాజకీయంగా మారింది. అయితే సాధికారత అరుదుగా లభించింది. లౌకికవాద పార్టీలు పాల్పడిన రెండో చారిత్రక తప్పిదం కూడా మొదటిదాని వలే లౌకికవాద విలువలకు తీవ్ర నష్టం చేసింది. హిందూ ఓట్లను బీజేపీకి కోల్పోతామనే భయంలో లౌకికవాదాన్ని దృఢవిశ్వాసంతో పరిరక్షించడానికి బదులుగా మృదు

# ప్రపంచ 'మెదడు'పై తైవాన్ పట్టు!



చిప్ చూడటానికి చాలా చిన్నది. కానీ, దాని శక్తి అమోఘం. అలాంటి చిప్‌లను తయారు చేసే తైవాన్ కూడా చాలా చిన్నదే. కానీ, ఆ దేశంలో సిద్ధమయ్యే సెమీకండక్టర్లు లేనిదే ప్రపంచానికి తెల్లారదు. తైవాన్‌ను చెరబట్టేందుకు చైనా చిరకాలంగా కాచుకుని కూర్చుంది. ఇంతకాలం డ్రాగన్‌కు అడ్డుగా నిలబడిన అమెరికా అకస్మాత్తుగా చేతులెత్తేసింది. తైవాన్‌ను తాము కాపాడలేమంటూ ట్రంప్ తాజాగా తేల్చిచెప్పేశారు. ఇంతకీ తైవాన్‌కు ఎందుకింత ప్రాధాన్యం? తైవాన్ ఒక చిన్న ద్వీప ఆర్థిక వ్యవస్థ. ప్రపంచంలో కృత్రిమ మేధ(ఏఐ)తో అత్యధికంగా లబ్ధి పొందిన దేశాల్లో ఒకటి. తైవాన్ హైటెక్ ఎగుమతులు, పారిశ్రామిక ఉత్పత్తి దేశ ఆర్థిక వృద్ధిని కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. స్టాక్‌మార్కెట్ మూలధనీకరణ పరంగా హాంకాంగ్, బ్రిటన్, కెనడాలను అధిగమించి ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద మార్కెట్‌గా తైవాన్ అవతరించింది. ఆర్థిక అభివృద్ధి విధానాలు, ప్రభుత్వ కృషి, ప్రవాసుల భాగస్వామ్యం కలిసి ఆ దేశాన్ని హైటెక్ చోదక శక్తిగా మార్చడంలో కీలక పాత్ర పోషించాయి. సునిశిత తయారీ ప్రక్రియలను అవలంబిస్తూ; ఉత్పత్తిని ఎప్పుడైనా, ఎంతైనా పెంచగల, నవీన సాంకేతికతలను వేగంగా చేపట్టగల వేలాది చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎస్ఎంఈ) తైవాన్ విజయానికి మూలస్తంభాలు. ఏఐ, సెమీకండక్టర్ మార్కెట్‌లో ఆ దేశానికి చెందిన 'తైవాన్ సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ (టీఎస్ఎంసీ)' రారాజు వంటిది.


బహుళజాతి సంస్థల కోసం...

తైవాన్‌లో ఉత్పత్తి కేంద్రాలను స్థాపించాలనుకునే బహుళజాతి సంస్థలను ఆకర్షించడానికి, ప్రభుత్వం 1960లలో ఎగుమతి ప్రాసెసింగ్ మండలాలను (ఈపీజడ్) సృష్టించింది. పన్ను రాయితీలను అందించింది, దిగుమతి, ఎగుమతి విధానాలను సరళీకృతం చేసింది. తైవాన్ ఎగుమతిదారులను అంతర్జాతీయ సరఫరా గొలుసులలో అంతర్భాగం చేయడానికి, ప్రపంచ మార్కెట్లను అందుకోవడానికి ఎగుమతి ఆధారిత ఆర్థిక వ్యవస్థను సృష్టించింది. అందుకే అనేక విదేశీ బహుళజాతి సంస్థలు తైవాన్‌లో ప్రవేశించి వ్యాపారం ప్రారంభించాయి. అవి ఉద్యోగాలను కల్పించడమే కాకుండా, నవీన సాంకేతికతలను తీసుకొచ్చాయి. 1960, 1970 దశకాల్లో దుస్తులు, బొమ్మలు, పాదరక్షల వంటి శ్రమతో కూడిన ఉత్పత్తుల ఎగుమతులతో ఆ దేశం మెరుగ్గా రాణించింది. 1980లలో కార్మిక వేతనాలు, కరెన్సీ విలువ పెరగడంతో సంప్రదాయ ఎగుమతులు ఖరీదై విదేశీ మార్కెట్లను కోల్పోవడం మొదలైంది. దాంతో తైవాన్ ఎలక్ట్రానిక్స్, ఐటీ పరిశ్రమల వైపు మొగ్గుచూపింది. 1990లలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ తైవాన్ ఆర్థిక వృద్ధికి చోదక శక్తిగా మారింది. పోర్టబుల్ కంప్యూటర్లు, మదర్‌బోర్డులు, స్కానర్లు, కీబోర్డులు, కంప్యూటర్ మౌస్‌ల ఉత్పత్తిలో అగ్రగామిగా అవతరించింది. 1997 నాటికి ఆ దేశ మొత్తం ఎగుమతుల్లో 20శాతం వాటాతో ఐటీ ఉత్పత్తులు గణనీయంగా విదేశ మారక ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టాయి. స్థిరమైన, దీర్ఘకాలిక ఉపాధిని సృష్టించాయి. పారిశ్రామికోత్పత్తిలో విజయం తైవాన్‌ను ఐబీఎం, కాంపాక్, ఎన్ఈసీ, హెచ్‌పీ వంటి అంతర్జాతీయ కంపెనీలకు ఇష్టమైన భాగస్వామిగా మార్చింది. స్వదేశానికి తిరిగొచ్చి టెక్ కంపెనీలను స్థాపించగలిగే ప్రవాసులను ఆకర్షించడం ద్వారా తైవాన్ అపార ప్రయోజనం పొందింది. తైవాన్ 1970లలోనే సెమీకండక్టర్లకు గొప్ప భవిష్యత్తు ఉందని గ్రహించి, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ల(ఐసీ) తయారీ పరిశ్రమలను నెలకొల్పింది. సెమీకండక్టర్ల తయారీలో 'ఫౌండ్రీ మోడల్'ను అభివృద్ధి చేసింది. ఇందులో భాగంగా ఆపిల్, హెచ్‌పీ, ఐబీఎం వంటి పెద్ద కంపెనీల కోసం తైవాన్ కంపెనీలు చిప్‌లను తయారు చేసిపెడతాయి. ప్రపంచ టెక్ దిగ్గజాలకు కీలక సరఫరాదారుగా మారడం ద్వారా తైవాన్ సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా అవతరించింది. ప్రపంచంలోని అతిపెద్ద సెమీకండక్టర్ ఫౌండ్రీలలో ఒకటైన టీఎస్ఎంసీ, ఏఐ విప్లవంతో ప్రపంచంలో ఆరో అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ నుంచి స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), వాహనాలు, ఎలక్ట్రానిక్స్ వరకు వివిధ అప్లికేషన్ల కోసం 12,682 విభిన్న సెమీకండక్టర్ ఉత్పత్తులను తయారు చేసింది. ఆపిల్, ఎన్విడియా, ఏఎండీ కూడా టీఎస్ఎంసీ కస్టమర్లే. ప్రభుత్వ నిధులతో లాభాపేక్ష లేని పరిశోధనల కోసం 1973లో స్థాపితమైన పారిశ్రామిక సాంకేతిక పరిశోధనా సంస్థ (ఐటీఆర్ఐ) తైవాన్‌ను సెమీకండక్టర్లు, హైటెక్ పరిశ్రమలలో ప్రపంచ అగ్రగామిగా మార్చడంలో కీలక పాత్ర పోషించింది. టీఎస్ఎంసీతోపాటు పలు ప్రపంచ ప్రసిద్ధ తైవాన్ కంపెనీల స్థాపనకు ఐటీఆర్ఐ సహాయపడింది.

అంతర్జాతీయ ప్రభావం

తైవాన్‌ను అధునాతన సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వీపంగా మార్చాలని అక్కడి ప్రభుత్వం తలపెట్టింది. 1980లో స్థాపితమైన సైన్స్ పార్క్ దేశాన్ని పారిశ్రామిక, సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా మార్చడంలో ప్రధాన భూమిక వహించింది. ఈ పార్క్ సాంకేతిక కంపెనీలు, పరిశోధనా సంస్థలు, వర్సిటీలు, నైపుణ్యం కలిగిన ఇంజినీర్లను ఒకే క్లస్టర్ పరిధిలోకి తీసుకొచ్చి, బలమైన ప్రభుత్వ మద్దతును అందించింది. దానివల్ల తైవాన్ ఎలక్ట్రానిక్స్, చిప్‌ల తయారీలో అగ్రగామిగా అవతరించింది. 2024లో సైన్స్ పార్క్ 1.77లక్షల మందికి ఉపాధి కల్పించిన 578 కంపెనీలకు కేంద్రంగా నిలిచింది. ఇలాంటి పరిస్థితుల్లో తైవాన్‌ను తన అంతర్భాగంగా పేర్కొంటున్న చైనా, ఆ దేశాన్ని విలీనం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. విలీనమనేది శాంతియుతంగా జరగాలన్నది అమెరికా వైఖరి. ఇటీవలి ట్రంప్ చైనా పర్యటనలో తైవాన్‌పై ఏదైనా నిర్ణయం జరిగిందా అనేది స్పష్టంకాలేదు. అమెరికా, చైనాల మధ్య అసలు పోరాటం కేవలం భూభాగం లేదా సిద్ధాంతాల గురించి మాత్రమే కాదు- ఆధునిక ప్రపంచానికి 'మెదడు'లాంటి అధునాతన సెమీకండక్టర్లపై నియంత్రణ సాధించడం కోసమే. తైవాన్ భౌగోళికంగా చిన్నదే అయినా, దాని సెమీకండక్టర్ పరిశ్రమ అపారమైన అంతర్జాతీయ ప్రభావాన్ని కనబరుస్తోంది. ఆ దేశం రాజకీయంగా ప్రపంచాన్ని పాలించకపోవచ్చు, కానీ ఏఐ యుగంలో, అత్యంత అధునాతన చిప్‌ల సరఫరాను నియంత్రించే దేశమే అసాధారణ ఆర్థిక, సాంకేతిక, వ్యూహాత్మక ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

# సినిమాకు శాశ్వత రాజకీయ కవిత అమ్మా అరియన్




జాన్ అబ్రహం రూపొందించిన 'అమ్మా అరియన్' (అమ్మకు నివేదన) సినిమా 1986లో వచ్చింది. భారతీయ సమాంతర సినీ చరిత్రలో అదొక విప్లవాత్మక చిత్రం. ఇది కేవలం సినిమా కాదు ఒక తరం కలలు చెదిరిపోయిన దుఃఖగాథ. రాజకీయ ఆశయాలు, విఫలమైన విప్లవాలు, యువతలోని అయోమయం, మరణం, మాతృత్వం.. ఇవన్నింటినీ ఒక కవిత్వాత్మక దృశ్యభాషలో ఆవిష్కరించిన అరుదైన సినిమా అమ్మా అరియన్. సినిమా ఒక మృతదేహంతో ప్రారంభమవుతుంది. వయ నాడ్ ప్రాంతంలో చెట్టుకు వేలాడుతున్న ఒక యువకుడి శవాన్ని చూసిన పురుషన్ అనే యువకుడు, అతను హరి అనే తబలా కళాకారుడై ఉండవచ్చని అనుమానిస్తాడు. ఆ తర్వాత తన స్నేహితులతో కలిసి హరి తల్లికి ఈ మరణవార్త చెప్పడానికి బయలుదేరతాడు. కానీ అది కేవలం ఒక వార్తను చేరవేయడానికి చేసిన ప్రయాణం కాదు. అది మొ త్తంగా ఒక కాలాన్ని, ఒక విప్లవ తరాన్ని, వారి కలల పత నాన్ని అర్థం చేసుకునే అంతర్ముఖ యాత్రగా మారుతుంది.

ఉద్యమాల అనంతర యువత నిరాశలు..

ఈ చిత్రంలో కథ కంటే ప్రయాణమే ముఖ్యమవుతుంది. మార్గ మధ్యంలో కలిసే విద్యార్థులు, కార్మికులు, రాజకీయ కార్యకర్తలు, కళాకారులు వాళ్లందరి సంభాషణల్లో ఒక కాలపు చరిత్ర ప్రతిధ్వనిస్తుంది. 1970ల్లో భారతదేశంలో ఉధృతంగా సాగిన వామపక్ష ఉద్యమాల అనంతరం యువత ఎదుర్కొన్న నిరాశ, విసుగు, దిశాహీనత ఈ చిత్రంలో లోతుగా ప్రతిఫలిస్తుంది. జాన్ అబ్రహం సినిమా భాషను అమ్మా అరియన్‌లో పూర్తిగా కొత్త దిశలో నడిపించాడు. అమ్మా అరియన్‌లో ఒకవైపు డాక్యుమెంటరీ వాస్త వికత, కవితాత్మక దృశ్యరూపాలు, రాజకీయ వ్యాఖ్యానం అన్నీ కలిసిపోతాయి. ప్రేక్షకుడు సినిమా చూస్తున్నాననే భావన కంటే ఒక సామూహిక యాత్రలో జ్ఞాపకాల నీడలో నడుస్తున్నాననే అనుభూతిని పొందుతాడు. ఈ సినిమాని ప్రత్యేకంగా నిలబెట్టింది దాని నిర్మాణ విధానం.

### ప్రతి చిత్రం ఒక విప్లవాత్మక ప్రయోగం..

1937లో కేరళలో జన్మించిన జాన్ అబ్రహం, పూణే ఫిలిం అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్‌లో చదివారు. అక్కడ ఆయనకపై రిత్విక్ ఘటక్ లాంటి గొప్ప దర్శకుల ప్రభావం గాఢంగా పడింది. ఘటక్‌లానే జాన్ కూడా సినిమాను ఒక సామాజిక-రాజకీయ ప్రకటనగా చూశాడు. జాన్ దర్శకత్వం వహించిన చిత్రాలు సంఖ్యలో చాలా తక్కువ. కానీ ప్రతి చిత్రం ఒక విప్లవాత్మక ప్రయోగం. విద్యార్థికలే ఇతిలే ఇతిలే, అగ్రహారిత్తిల్ కజుదై. చరిచంటి దరూర క్రుత్యంగల్, అమ్మా అరియన్ వంటి చిత్రాలు భారతీయ సమాంతర సినిమాకు కొత్త భాషను అందించాయి. ప్రత్యేకంగా అమ్మకు నివేదన ఆయన కళాత్మక శిఖరం.

### తొలి 'ప్రజా నిర్మిత' చిత్రాలలో ఒకటి..

జాన్ అబ్రహం జీవితంలో అత్యంత గొప్ప ఆలోచన "ఒడెస్సా కలెక్టివ్." ఆయన స్థాపించిన "ఒడెస్సా కలెక్టివ్" అనే ప్రజా సినీ ఉద్యమం ద్వారా ఈ సినిమా నిర్మించ బడింది. గ్రామాలు తిరుగుతూ, సాధారణ ప్రజల నుంచి చిన్నచిన్న విరాళాలు సేకరించి అమ్మా అరియన్ సినిమా తీశారు. అందువల్ల అది భారతదేశంలో తొలి "ప్రజా నిర్మిత" చిత్రాలలో ఒకటిగా నిలిచింది. సినిమా ప్రజలది కావాలని జాన్ అబ్రహం నమ్మాడు. ఆ నమ్మకమే ఈ చిత్ర నిర్మాణంలో ప్రతిఫలించింది.

### యువత ఎన్‌కౌంటరైతే తల్లులకేం చెప్పాలి?

నలుపు-తెలుపు ఛాయాగ్రహణం చిత్రానికి ఒక గాఢమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టిస్తుంది. కెమెరా కేరళ ప్రకృతిని కేవలం అందంగా చూపించదు. అక్కడి నేలలో దాగి ఉన్న చరిత్రను, పోరాటాలను, నిశ్శబ్దాలను కూడా చూపిస్తుంది. సంభాషణల కంటే ముఖాలు, నడకలు, నిశ్శబ్దాలు ఎక్కువ మాట్లాడతాయి. అమ్మా అరియన్ చివరికి ఒక ప్రశ్నగా మిగులుతుంది. విప్లవం కోసం జీవించిన యువత మరణించినప్పుడు, వారి తల్లులకు మనం ఏం చెప్పాలి? ఆ కలల విఫలతకు ఎవరు బాధ్యులు? సమాజం తమ పిల్లలను ఎలా కోల్పోతుంది? భారతీయ రాజకీయ సినిమాల చరిత్రలో అమ్మా అరియన్ ఒక అపూర్వ మైలురాయి. అది కేవలం ఒక సినిమా కాదు. ఓ తరం ఆత్మవేదనకు దృశ్యరూపం. నేటికీ ఈ చిత్రం చూస్తే అది గతాన్ని మాత్రమే కాదు మన సమకాలీన సమాజాన్ని కూడా ప్రశ్నిస్తుంది.

### డిజిటల్ సాంకేతికతతో పునర్జన్మ!

అయితే కాలంతో పాటు ఫిల్మ్ రీల్స్ దెబ్బతింటాయి. రంగులు మసకబారతాయి. శబ్దం క్షీణిస్తుంది. కొన్ని సిని మాలు పూర్తిగా కనుమరుగైపోతాయి. అప్పుడు ఫిల్మ్ రిస్టోరేషన్ ఆ కళాఖండాలకు డిజిటల్ సాంకేతికతతో పునర్జన్మ ఇస్తుంది. అందువల్లే నేటి తరాలు పతేర్ పాంచాలి, మా యా బజార్ లాంటి క్లాసిక్ చిత్రాలను మళ్లీ ఆస్వాదించగలు గుతున్నాయి. ఇలా పాత సినిమాల పునరుద్ధరణ ను ఫిలిం రేస్టోరేషన్ అంటారు. ఈ ఫిల్మ్ రిస్టోరేషన్ కొత్త తరాలను తమ కళా వారసత్వంతో మళ్లీ అనుసంధానిస్తుంది. పాత సినిమాల దృశ్యభాష, సంగీతం, నటన, కథనశైలి ఇవన్నీ వారి సినీచైతన్యాన్ని మరింత చైతన్య పరుస్తాయి.

### భారతీయ సమాంతర సినిమాకు గౌరవం!

కాలగమనంలో అనేక గొప్ప చిత్రాల మాదిరిగానే అమ్మా అరియన్ కూడా క్షీణించింది. ఫిలిం ప్రింట్లు దెబ్బతిన్నాయి, నెగటివ్‌లు పాడయ్యాయి, దృశ్య నాణ్యత మసకబారింది. ఒక తరం రాజకీయ ఆవేదనను మోసుకొచ్చిన ఈ చిత్రం మరుగునపడే ప్రమాదంలో పడింది. ఫిలిం హెరిటేజ్ ఫౌండేషన్ అన్న సంస్థ అమ్మ అరియన్‌కు 4ఖ పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పునరుద్ధరణకు ప్రముఖ ఫిలిం సంరక్షకుడు శివేంద్ర సింగ్ దుంగార్పూర్ నాయకత్వం వహించారు. జాన్ అబ్రహాం దృశ్యభాష, నలుపు-తెలుపు ఛాయాగ్రహణ గాఢత, రాజకీయ వాతావరణం ఏ మాత్రం దెబ్బతినకుండా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ పునరుద్ధరించిన వెర్షన్ 2026లో ఝుఅఅవం ఖీఙశ్రీఎ ఖీవర్ఙఇఝుశ్రీ లోని "ఝుఅఅవం జశ్రీఝుంంఙఎం" విభాగానికి ఎంపిక కావడం భారతీయ సమాంతర సినిమాకు ఒక గౌరవంగా భావించబడింది. జాన్ అబ్రహాం గొప్ప సినిమా మళ్లీ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. యూట్యూబ్‌లో ఈ సినిమాను చూడవచ్చు.

# కాలంతో మారకపోతే కనుమరుగే!

నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత వరుసగా లోక్‌సభ, వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ విజయాలు సాధిస్తూ వస్తున్నది. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో కూటమి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నది. బీజేపీ విజయాల వెనుక దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం కీలక పాత్ర పోషిస్తున్నాయనే విమర్శలు నెలకొన్నాయి. ముందుగా ప్రతిపక్ష పార్టీల నేతలపై ఐటీ, ఈడీ, సీబీఐని ప్రయోగించడం.. వారిని బీజేపీలో చేర్చుకోవడం అధికారం చేపట్టడం వంటి ఉదంతాలను చూశాం. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకుంటూ అనుకూల ఫలితాలను సాధించడం చూస్తున్నాం. ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్లను తొలగించి, బెంగాల్‌లో అధికారం చేపట్టి, పోల్ మేనేజ్‌మెంట్ తమకు తెలిసినంతగా ఎవరికీ తెలియదు అనే విధంగా చెప్పుకొంటున్నది. కమలం పార్టీ పరిస్థితి ఇలా ఉంటే కమ్యూనిస్టు పార్టీలది మరో విధమైన పరిస్థితి. సుదీర్ఘమైన పోరాట, రాజకీయ చరిత్ర కలిగిన వామపక్ష పార్టీలు కనుమరుగవుతున్నాయి. దాదాపు ఒక శతాబ్దం క్రితం 1925లో దేశంలో ఆవిర్భవించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) దేశంలో రోజురోజుకు విస్తరించడంతో తమ అనుబంధ సంస్థ అయిన బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్ట్ పార్టీ తన ప్రాభావాన్ని, ప్రాబల్యాన్ని కోల్పోతున్నది. ఇక లోతుగా విశ్లేషిస్తే 1917లో రష్యా విప్లవం, 1949 చైనా విప్లవం అప్పటి వలస విముక్తి దేశాలకు, నవ స్వాతంత్ర్య దేశాలపై పెను ప్రభావం చూపాయి. మన దేశంలో కమ్యూనిస్ట్ ఉద్యమం ఒక రాజకీయ పార్టీగా కాకుండా, ఒక సామాజిక చలనంగా, వర్గ పోరాటంగా, జీవన విధానంగా పుట్టింది. స్వాతంత్ర్య పోరాటంలో, తదుపరి తెలంగాణ సాయుధ పోరాటంలో, భూసంస్కరణలు అమలు చేయడానికి, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షణకు కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాడే పార్టీగా కమ్యూనిస్ట్ ఉద్యమం దేశంలో దాదాపు అరవై శాతం జనాభాపై మంచి ప్రభావాన్ని చూపింది. అందువల్లనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక కమ్యూనిస్టులు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై, ప్రతిపక్ష పార్టీగా సముచిత పాత్ర పోషించారు. పుచ్చలపల్లి సుందరయ్య ఒక ఉదాహరణ. దేశ మొదటి సార్వత్రిక ఎన్నికల్లో జవహర్‌లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజారిటీతో నల్లగొండ నుంచి కమ్యూనిస్ట్ నాయకుడు రావి నారాయణరెడ్డి గెలుపొందారు. అంటే అప్పట్లో కమ్యూనిస్టులంటే ప్రజల్లో ఎంత గౌరవం, అభిమానం ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. 1957లోనే ప్రపంచంలోనే ప్రజాస్వామ్య పద్ధతిలో కేరళంలో ఈఎంఎస్ నమ్బూద్రిపాద్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) అధికారంలోకి వచ్చింది. అయితే తదుపరి కేంద్ర ప్రభుత్వం కుయుక్తులతో ఆ ప్రభుత్వాన్ని కూలదోసింది. ఆ తర్వాత సైద్ధాంతిక విభేదాలతో సీపీఐ రెండుగా చీలిపోయింది. కొత్తగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్)-సీపీఎం ఏర్పాటైంది. ప్రస్తుతం సీపీఐ, సీపీఎం రెండు పార్టీలు కొనసాగుతున్నాయి.తెలంగాణ సమాచారం సీపీఎం తన విశిష్టమైన నాయకత్వం, ఉద్యమాలు, పోరాటాలు, గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఉన్న క్యాడెర్, విద్యార్థి, కార్మిక, కర్షక సంఘాల పోరాటాలు, సహకారంతో దాదాపు 50 ఏండ్లపాటు మూడు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నడిపించింది. బెంగాల్‌లో 1977 నుంచి 2011 వరకు, త్రిపురలో 1993 నుంచి 2018 వరకు, దఫదఫాలుగా కేరళంలో 2026 మే వరకు అధికారంలో ఉన్నది. ప్రస్తుతం కమ్యూనిస్ట్ పార్టీలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేవు. ఈ రాజకీయ పరిణామాలు పేద, మధ్య తరగతి ప్రజలు, కార్మిక, కర్షక వర్గాలకు అభ్యుదయ, ప్రజాస్వామ్యవాదులకు తీవ్ర నిరాశ కలిగిస్తున్నది. 2004 నుంచి 2014 వరకు కేంద్రంలో, జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాయి. ఒక దశలో జ్యోతిబసు ప్రధాన మంత్రిగా ఉండాలనే స్థాయిలో గుర్తింపు పొందిన వామపక్షాలు (సీపీఎం) నేడు తమ ప్రాబల్యాన్ని కోల్పోయాయి. రాజకీయ పరిణామాలను కమ్యూనిస్ట్ పార్టీలు ఇకనైనా విశ్లేషణ, సమీక్ష చేసుకోవాలి. కొంతమంది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయాల ప్రకారం కొన్ని చారిత్రక తప్పిదాలు, కాలం చెల్లిన వ్యూహాలు, ఎత్తుగడలు, సిద్ధాంతం- ఆచరణ మధ్య వ్యత్యాసం, సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రజల్లో వినిమయ సంస్కృతి పెరగడం, మధ్యతరగతి ఆకాంక్షలు, యువత అభీష్టాలు అంచనా వేయడంలో లోపం, ప్రపంచీకరణ ప్రభావం, నాయకత్వ లేమి, తగ్గిన ఉద్యమాలు, సోషల్ సైన్సెస్ ప్రాధాన్యత తగ్గడం, డబ్బులు సంపాదించడం, ఖర్చు పెట్టడం తప్ప ప్రజల్లో ఉద్యమాల పట్ల ఆసక్తి లేకపోవడం ముఖ్యంగా తన సైద్ధాంతిక శత్రువును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తగిన వ్యూహాలు, ప్రణాళికలను రచించకపోవటం తదితర కారణాల వల్ల వామపక్షాలు ఢీలా పడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో ఓటమితో ఫలానా పార్టీ పని పూర్తిగా అయిపోయింది అని చెప్పడం కుదరదు. ఓటమి తాత్కాలికం-ఆశయం శాశ్వతం అనే భావనతో ముందుకు సాగాలి. దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా భవిష్యత్తులో ఎర్రజెండాలు రెపరెపలాడాలి. 20వ శతాబ్దం కమ్యూనిస్ట్ ప్రపంచమే అని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇక మనదేశంలో కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న 1977 నుంచి నేటి వరకు సుమారు యాభై ఏండ్ల వామపక్షాల ప్రయాణం చరిత్రాత్మకమైనది. ప్రపంచ స్థాయిలోనే కేరళం విద్య, వైద్యం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం వంటి వాటిలో గణనీయమైన స్థానం సంపాదించుకుని, దేశానికే ఆదర్శంగా నిలిచింది. ముఖ్యంగా కొవిడ్ కాలంలో, వరద విపత్తుల సమయంలో తాజా మాజీ సీఎం పినరయి విజయన్ పోషించిన పాత్ర శ్లాఘనీయం. ఇన్ని ఘనతలు సాధించిన వామపక్షాలు తిరిగి అధికారంలోకి రావడానికి ఇకనైనా ఆత్మావలోకనం చేసుకోవాలి. విద్యార్థుల స్థాయిలోనే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టే విధంగా కార్యాచరణ సిద్ధం

# చైనా మార్కెట్‌లో శామ్‌సంగ్‌కు బిగ్ షాక్.. టీవీలు, హోమ్ అప్లయెన్సెస్ వ్యాపారం బంద్.. అసలు కారణం ఇదే!




శామ్‌సంగ్ చిప్ విభాగం లాభాల్లో ఉన్నప్పటికీ, టీవీ, హోమ్ అప్లయన్సెస్ విభాగాలు కంపెనీకి భారంగా మారాయి. గత ఏడాది ఈ విభాగం సుమారు 200 బిలియన్ వాన్ల (సుమారు 138 మిలియన్ డాలర్లు) నిర్వహణ నష్టాన్ని చవిచూసింది. ఈ పరిస్థితుల.. ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ చైనా మార్కెట్‌లో ఊహించని నిర్ణయం తీసుకుంది. చైనాకు చెందిన స్థానిక కంపెనీల నుండి ఎదురవుతున్న తీవ్రమైన పోటీని తట్టుకోలేక, అక్కడ తన టెలివిజన్, హోమ్ అప్లయన్సెస్ (రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు) వ్యాపారాన్ని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఒకప్పుడు గ్లోబల్ మార్కెట్‌ను ఏలిన ఈ దక్షిణ కొరియా కంపెనీకి చైనాలో ఎదురైన ఈ పరిస్థితి ఇప్పుడు టెక్ ప్రపంచంలో చర్చనీయాంశమైంది.

**వ్యాపారం ఎందుకు ఆగిపోయింది?**

ఔజీ నివేదిక ప్రకారం.. స్థానిక మార్కెట్‌లో పెరుగుతున్న పోటీ, మారుతున్న వ్యాపార పరిస్థితుల కారణంగా కొన్ని వినియోగదారు ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేయక తప్పలేదని శామ్‌సంగ్ పేర్కొంది. అయితే, చైనాలో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ చిప్స్ విక్రయాలను మాత్రం కంపెనీ కొనసాగించనుంది. పరిశోధనా సంస్థ »AVC Revoµ గణాంకాల ప్రకారం.. చైనా ఆఫ్ లైన్ మార్కెట్‌లో శామ్‌సంగ్ ఉనికి దాదాపు కనుమరుగైంది. ఏప్రిల్ ప్రారంభం నాటికి పరిస్థితి ఇలా ఉంది.

కలర్ టీవీలు: కేవలం 3.62% మార్కెట్ వాటా.

రిఫ్రిజిరేటర్లు: కేవలం 0.41% మాత్రమే.

వాషింగ్ మెషీన్లు: కేవలం 0.38%.

దీనికి భిన్నంగా చైనా స్థానిక బ్రాండ్లు టీవీ రంగంలో 90% పైగా, హోమ్ అప్లయన్సెస్ రంగంలో 60% పైగా మార్కెట్‌ను ఆక్రమించుకున్నాయి.

**భారీ నష్టాలు:**

శామ్‌సంగ్ చిప్ విభాగం లాభాల్లో ఉన్నప్పటికీ, టీవీ, హోమ్ అప్లయన్సెస్ విభాగాలు కంపెనీకి భారంగా మారాయి. గత ఏడాది ఈ విభాగం సుమారు 200 బిలియన్ వాన్ల (సుమారు 138 మిలియన్ డాలర్లు) నిర్వహణ నష్టాన్ని చవిచూసింది. ఈ పరిస్థితుల వల్లే టీవీ బిజినెస్ హెడ్‌ను మార్చినప్పటికీ, చివరకు వ్యాపారాన్ని మూసివేయడమే మేలని కంపెనీ నిర్ణయించుకుంది. ప్రభావితమైన కస్టమర్లు, వ్యాపార భాగస్వాములకు కంపెనీ అవసరమైన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చింది.

# ఆర్మీ క్యాంటీన్‌లో ధరలు అంత తక్కువగా ఎందుకుంటాయో తెలుసా? ఆ 'సీక్రెట్' తెలిస్తే షాక్ అవుతారు!



మనం సాధారణంగా సరుకుల కోసం డిమార్ట్, రిలయన్స్ మార్ట్ లేదా కిరాణా షాపులకు వెళ్తుంటాం. ఎక్కడైనా 10% లేదా 20% డిస్కౌంట్ ఇస్తేనే "అబ్బో.. చాలా తక్కువకు వస్తున్నాయి" అని మురిసిపోతాం. కానీ ఆర్మీ క్యాంటిన్‌లో ధరలు చాలా తక్కువగా ఉంటాయి. సగానికి సగం తగ్గిపోతుంటాయి. అసలు సీక్రెట్ తెలిస్తే షాకవుతారు..! మనం సాధారణంగా సరుకుల కోసం డిమార్ట్, రిలయన్స్ మార్ట్ లేదా కిరాణా షాపులకు వెళ్తుంటాం. ఎక్కడైనా 10% లేదా 20% డిస్కౌంట్ ఇస్తేనే "అబ్బో.. చాలా తక్కువకు వస్తున్నాయి" అని సంబరపడిపోతాం. కానీ ఆర్మీ క్యాంటీన్ (జూణ) లో ధరలు చూస్తే మాత్రం ఎవరైనా నోరెళ్లబెట్టాల్సిందే. బయట మార్కెట్ ధరతో పోలిస్తే దాదాపు సగం ధరకే అక్కడ నాణ్యమైన వస్తువులు లభిస్తాయి. అసలు అంత తక్కువ ధరలకు ప్రభుత్వం ఎలా ఇస్తుంది? ఆ సీక్రెట్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. GST రాయితీ

దేశ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడే సైనికులకు, మాజీ సైనికులకు ప్రభుత్వం ఇచ్చే అతిపెద్ద గౌరవం ఈ క్యాంటీన్ సదుపాయం. సాధారణ వస్తువులపై మనం బయట చెల్లించే +ూ (వస్తు సేవల పన్ను)లో ఆర్మీ క్యాంటీన్ వస్తువులపై 50% వరకు మినహాయింపు ఉంటుంది. అంటే ట్యాక్స్ భారం సగానికి సగం తగ్గిపోవడమే ధరలు తగ్గడానికి ప్రధాన కారణం.

2. నేరుగా కంపెనీల నుంచే కొనుగోళ్లు

క్యాంటీన్ స్టోర్స్ డిపార్ట్‌మెంట్ (జూణ) వస్తువులను ఏ డీలర్ల నుంచో, హోల్‌సేలర్ల నుంచో కొనదు. నేరుగా తయారీ కంపెనీల నుంచే లక్షల సంఖ్యలో బల్క్ ఆర్డర్లు ఇస్తుంది. మధ్యలో దళారులు, కమిషన్ ఏజెంట్లు ఎవరూ ఉండకపోవడం వల్ల ఆ లాభం నేరుగా సైనికులకే అందుతుంది.

3. ధరల్లో వ్యత్యాసం ఎంతంటే?

నిత్యావసరాలు: బయట రూ.160 ఉండే లీటర్ నూనె, క్యాంటీన్‌లో రూ.110 కే దొరుకుతుంది. సబ్బులు, షాంపూలపై 40% వరకు డిస్కౌంట్ ఉంటుంది.

ఎలక్ట్రానిక్స్: బయట రూ.40,000 పలికే స్మార్ట్ టీవీ లేదా ఏసీ, క్యాంటీన్‌లో సుమారు రూ.30,000 కే లభిస్తుంది.

మద్యం: అన్నిటికంటే ఎక్కువ వ్యత్యాసం ఇక్కడే కనిపిస్తుంది. బయట రూ.2,000 ఉండే బ్రాండెడ్ బాటిల్, ఇక్కడ కేవలం రూ.800 నుండి రూ.900 కే లభిస్తుంది.

వాహనాలు: కార్లు, బైకులపై కూడా లక్షల్లో ఆదా చేసుకునే వెసులుబాటు ఉంటుంది.

4. ఇది అందరికీ సాధ్యమేనా?

ఆర్మీ క్యాంటీన్ అనేది సూపర్ మార్కెట్ లాంటిదే అయినా, అక్కడికి ఎవరంటే వారు వెళ్లలేరు. కేవలం విధుల్లో ఉన్న సైనికులు, రిటైర్డ్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. వారికి ప్రత్యేకమైన 'స్మార్ట్ కార్డ్స్' ఉంటాయి. ప్రతి నెలా ఒక నిర్ణీత కోటా (ాఱఎఎ్) మాత్రమే కొనుగోలు చేయాలి. ఇష్టమొచ్చినట్లు స్టాక్ హోమ్ చేయలేరు. దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న జవాన్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప వెసులుబాటు నిజంగా అభినందనీయం.

# అదృష్టం అంటే ఇదేనేమో రూ.లక్షకు రూ.14 లక్షలు ఇన్వెస్టర్లకు పండగే!




ఇన్వెస్టర్లకు ధనవంతులను చేసింది స్మాల్ క్యాప్ కేటగిరిలోని పేపర్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన గౌతమ్ ఎగ్జిమ్ లిమిటెడ్ కంపెనీ. తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. దీంతో లక్ష రూపాయలు కాస్త 14 లక్షలుగా మారిపోయింది.. స్టాక్ మార్కెట్‌లో సరైన సమయంలో సరైన స్టాక్‌ను గుర్తిస్తే అది సంపదను ఎలా పెంచుతుందో చెప్పడానికి ఈ కంపెనీయే నిదర్శనం. స్మాల్ క్యాప్ కేటగిరీలోని పేపర్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన గౌతమ్ ఎగ్జిమ్ లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఒకేసారి స్టాక్ స్ప్లిట్, బోనస్ షేర్లను ప్రకటించి ఇన్వెస్టర్లను ఖుషీ చేసింది. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. ఏప్రిల్ 30న జరిగిన బోర్డు డైరెక్టర్స్ సమావేశంలో 1:2 రేషియోలో స్టాక్ స్ప్లిట్ చేపట్టేందుకు ఆమోదం లభించింది.

100 షేర్లు ఉంటే 800 షేర్లు ఎలా వస్తాయి?

కంపెనీ బోర్డు డైరెక్టర్ల నిర్ణయం ప్రకారం.. రెండు రకాల ప్రయోజనాలు ఇన్వెస్టర్లకు అందనున్నాయి.

తులం బంగారం ధర కేవలం రూ.90 మాత్రమే.. పాలు, చక్కెర ధరలు వింటే షాక్

స్టాక్ స్ప్లిట్ (1:2): రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉన్న ఒక షేరు, రూ. 5 ఫేస్ వ్యాల్యూ గల రెండు షేర్లుగా మారుతుంది. అంటే మీ వద్ద ఉన్న 100 షేర్లు 200 అవుతాయి.బోనస్ షేర్లు (3:1): స్ప్లిట్ తర్వాత మీ వద్ద ఉన్న ప్రతి 1 షేరుకు అదనంగా 3 షేర్లు బోనస్‌గా లభిస్తాయి. అంటే పైన చెప్పుకున్న 200 షేర్లకు అదనంగా 600 షేర్లు వస్తాయి. మొత్తంగా:

# వడ్డెర్లకు 92 జీవోపై అవగాహన సదస్సు

## 33 శాతం రిజర్వేషన్, 50 శాతం రాయితీలపై అధికారుల వివరణ

అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 23 :** నగరంలోని పెన్నార్ భవన్‌లో వడ్డెర్లకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 92 జీవోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ జీవో ద్వారా కల్పిస్తున్న 33 శాతం రిజర్వేషన్లు, 50 శాతం రాయితీలపై మైనింగ్ డిడి ఆదినారాయణ, బిసి వెల్ఫేర్ అధికారిని కుష్బూ కొఠారి, డిస్ట్రిక్ట్ సొసైటీ రిజిస్టర్ అధికారిని అరుణ కుమారి, ఇండస్ట్రియల్ అధికారి నిశాంత్, ఓబుల్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులకు, వడ్డెర కులస్తులకు వడ్డెర సంఘం నాయకులకు, వడ్డెర కులస్తులకు వివరించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ళ మురళి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు, ఉపాధ్యక్షుడు వడ్డే సిమెంట్ పోలన్నతో పాటు పలువురు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి





వడ్డెర కులస్తులకు అండగా నిలుస్తోందన్నారు. 92 జీవో ద్వారా కొండ క్వారీ పనుల్లో 33 శాతం రిజర్వేషన్లు, 50 శాతం రాయితీలు కల్పించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత్రమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో వడ్డెర్ల సమస్యలను తెలుసుకొని అండగా నిలిచారని, వడ్డెర సంఘం నాయకుల కృషితోనే 92 జీవో సాధ్యమైందని పేర్కొన్నారు. అధికారులు తెలిపిన ప్రకారం వడ్డెర్లు 25 మంది సభ్యులతో సొసైటీలను ఏర్పాటు చేసుకుని జూన్ 15వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా వడ్డెర సంఘం నాయకులు, జిల్లాలో ఎక్కడైనా వడ్డెర్లు అప్లై చేసుకునే అవకాశం కల్పించాలని, క్రషర్లకు సంబంధించిన ఆర్థిక సబ్సిడీలు ఇవ్వాలని, పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వడ్డెర సంఘం నాయకులు లాయర్ శీనా, బూషి, రామంజి, లక్ష్మీదేవి, సరళ, సుధాకర్, లక్ష్మన్న, వెంకటరాముడు, రవి, యాలేరు నాగేంద్ర, తిరుపతయ్య, ఆదినారాయణ, ఆనంద్, సుబ్బరాయుడు, కదరప్ప, గుర్రప్ప, యాడికి శేఖర, రాజు, శ్రీరాములు, దలవాయి రవి తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్ సికింద్రాబాద్ నుంచి కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు!

ఈ సమ్మర్ సీజన్‌లో దక్షిణ మధ్య రైల్వే పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి రోజు, అలాగే వీక్లి ఎక్స్‌ప్రెస్‌లను నడుపుతోంది. ఇప్పుడు మరో రైలును అందుబాటులోకి తీసుకువస్తోంది రైల్వే శాఖ. మరి ఏ రైలు.. ఏయే ప్రాంతాలకు నడుపుతోంది పూర్తి వివరాలు తెలుసుకుందాం.. దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్ -- అనకాపల్లి స్టేషన్ల మధ్య కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టింది. రైలు నంబర్ 17043/17044 తో ఈ సేవలు క్రమం తప్పకుండా అందుబాటులో ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీధర్ తెలిపారు.

**రైలు వివరాలు, నడిచే రోజులు**

ఈ రైలు సర్వీసులు ఈ నెలలోనే ప్రారంభం కానున్నాయి.

రైలు నంబర్ 17043 (సికింద్రాబాద్ అనకాపల్లి): ఈ రైలు ప్రతి ఆదివారం నడుస్తుంది. ఇది 24.05.2026 నుండి అందుబాటులోకి రానుంది.

రైలు నంబర్ 17044 (అనకాపల్లి సికింద్రాబాద్): ఈ రైలు ప్రతి సోమవారం నడుస్తుంది. ఇది 18.05.2026 నుండి అందుబాటులోకి రానుంది.

**ముఖ్యమైన స్టేషన్లు, సమయాలు:**

ఈ రైలు ప్రయాణ మార్గంలో ప్రధాన నగరాల గుండా ప్రయాణిస్తుంది.

సికింద్రాబాద్ నుండి అనకాపల్లికి (రైలు నం. 17043):

సికింద్రాబాద్‌లో ఆదివారం రాత్రి 21:00 గంటలకు బయలుదేరుతుంది.



గుంటూరుకు తెల్లవారుజామున 02:50 గంటలకు, విజయవాడకు 04:40 గంటలకు చేరుకుంటుంది. అలాగే రాజమండ్రికి ఉదయం 07:55 గంటలకు, చివరగా అనకాపల్లికి సోమవారం మధ్యాహ్నం 12:00 గంటలకు చేరుకుంటుంది.

**అనకాపల్లి నుండి సికింద్రాబాద్‌కు (రైలు నం.17044):**

అనకాపల్లిలో సోమవారం సాయంత్రం 17:35 గంటలకు బయలుదేరుతుంది. రాజమండ్రికి రాత్రి 20:40 గంటలకు, విజయవాడకు అర్ధరాత్రి 00:40 గంటలకు చేరుకుంటుంది. సికింద్రాబాద్‌కు మంగళవారం ఉదయం 08:40 గంటలకు చేరుకుంటుంది.

**ప్రధాన స్టాపింగ్‌లు:**

చర్లపల్లి, నల్గొండ, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, ఎలమంచిలి.

# వాహనదారులకు షాక్ ఇక 45 రోజుల్లోగా చలాన్ చెల్లించకపోతే భారీ జరిమానా లైసెన్స్ కూడా రద్దు..!



పదేపదే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకపై నిశితంగా నిఘా ఉంచుతారు. ఒక సంవత్సరంలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే డ్రైవర్లను తీవ్రమైన ఉల్లంఘనదారులుగా గుర్తించనున్నట్లు తెలుస్తోంది. దీని ఫలితంగా వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను.. ఇక నుంచి ఢిల్లీ వాహనదారులకు షాకిస్తోంది ప్రభుత్వం. ట్రాఫిక్ చలాన్‌ల కోసం కఠినమైన రూల్స్ తీసుకువస్తోంది. ఇక నుంచి పూర్తిగా డిజిటల్ వ్యవస్థను అమలు చేశారు. ఇందులో చలాన్‌లు చెల్లించడానికి ఒక నిర్ణీత గడువు, కోర్టులో వాటిని సవాలు చేయడానికి ముందస్తు డిపాజిట్, పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి రేఖా గుప్తా అన్నారు. డ్రైవర్లకు ఇప్పుడు తమ చలాన్‌లను చెల్లించడానికి లేదా సవాలు చేయడానికి 45 రోజుల సమయం ఉంటుంది. అలా చేయడంలో విఫలమైతే అదనపు జరిమానాలు, సేవా ఆంక్షలు విధించవచ్చు. కొత్త నిబంధన ప్రకారం, డ్రైవర్లు కోర్టుకు వెళ్లే ముందు చలాన్ మొత్తంలో 50% డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఇది ఢిల్లీ వాహన యజమానులకు ఒక ముఖ్యమైన మార్పు. ఎందుకంటే చలాన్‌ల ఆలస్య చెల్లింపు ఇకపై అనుమతించడం ఉండదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. సకాలంలో చెల్లించడంలో విఫలమైతే డ్రైవింగ్ లైసెన్సులు, వాహన సేవలు, భవిష్యత్ లావాదేవీలపై ప్రభావం పడవచ్చు. కొత్త నిబంధనల ప్రకారం, ఢిల్లీలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారు చలాన్ అందిన 45 రోజులలోపు ఆన్‌లైన్‌లో చలాన్‌ను చెల్లించాలి లేదా సవాలు చేయాలి. ఈ సమయంలోపు ఎటువంటి చర్య తీసుకోకపోతే, చలాన్ స్వయంచాలకంగా ఆమోదించనున్నారు ట్రాఫిక్ పోలీసులు. దీని తర్వాత చెల్లింపు కోసం అదనంగా 30 రోజుల సమయం ఇవ్వవచ్చు. ఆ తర్వాత కఠినమైన వసూలు చర్యలు ప్రారంభించవచ్చు. మరో ప్రధాన మార్పు ఏమిటంటే, ప్రజలు ఇకపై నేరుగా కోర్టుకు వెళ్లి తమ చలాన్‌లను సవాలు చేయలేరు. వారు ముందుగా ఆన్‌లైన్ ఫిర్యాదు ప్రక్రియ ద్వారా వెళ్లాలి. అక్కడ వారి ఫిర్యాదు తిరస్కరించి, వారు ఇంకా కోర్టుకు వెళ్లాలనుకుంటే, వారు ముందుగా చలాన్ మొత్తంలో 50% డిపాజిట్ చేయవలసి ఉంటుంది. పెండింగ్‌లో ఉన్న చలాన్‌ల సంఖ్యను తగ్గించడం, వాటి పరిష్కారంలో పదేపదే జరిగే జాప్యాన్ని నివారించడం ప్రభుత్వ లక్ష్యం. నివేదికల ప్రకారం, ఢిల్లీలో 2021 నుండి 2024 మధ్య జారీ చేసిన 25 లక్షలకు పైగా ట్రాఫిక్ చలాన్‌లు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి.

**పదేపదే నేరాలకు పాల్పడే వారి లైసెన్సులను రద్దు:**

కొత్త నిబంధనల ప్రకారం.. పదేపదే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకపై నిశితంగా నిఘా ఉంచుతారు. ఒక సంవత్సరంలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే డ్రైవర్లను తీవ్రమైన ఉల్లంఘనదారులుగా గుర్తించనున్నట్లు తెలుస్తోంది. దీని ఫలితంగా వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా రద్దు చేయడం జరుగుతుంది. అంతేకాకుండా, తమ చలాన్‌లను సకాలంలో చెల్లించని వారు, బకాయి మొత్తం చెల్లించే వరకు రిజిస్ట్రేషన్, పన్ను చెల్లింపులు, ఇతర రవాణా శాఖ సంబంధిత పనులతో సహా వారి వాహన సేవలపై ఆంక్షలను ఎదుర్కోవచ్చు. అటువంటి వాహనాలను ఆన్‌లైన్ సిస్టమ్‌లో "లావాదేవీలు జరపరాదు" అని కూడా గుర్తించవచ్చు. అంటే వాటిని ఏ లావాదేవీ నుండైనా నిరోధించవచ్చు.

**డిజిటల్ అమలు, డ్రైవర్లపై దాని ప్రభావం**

ఢిల్లీ కొత్త వ్యవస్థ పూర్తిగా సాంకేతికత ఆధారితమైనది. ఇకపై కెమెరాలు, ఆటోమేటిక్ నిఘా వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ ద్వారా చలాన్లు జారీ చేస్తారు. మొబైల్ నంబర్‌ను అనుసంధానిస్తే 3 రోజుల్లో ఈ-చలాన్లు అందుకోవచ్చు. కాగా భౌతిక నోటీసులు అందడానికి 15 రోజుల వరకు పట్టవచ్చు. దీని అర్థం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం మరింత కష్టతరం అవుతుంది.

# LPG గ్యాస్ ఏజెన్సీ పెట్టాలంటే ఎంత పెట్టుబడి కావాలి? పూర్తి వివరాలు




LPGగ్యాస్ ఏజెన్సీ వ్యాపారం యువ పారిశ్రామికవేత్తలకు ఆకర్షణీయమైన అవకాశం. స్థిరమైన డిమాండ్, దీర్ఘకాలిక ఆదాయం దీని ప్రత్యేకతలు. ఈ వ్యాపారం ప్రారంభించడానికి ప్రభుత్వ నిబంధనలు, పెట్టుబడి (గ్రామీణంలో రూ.10-15 లక్షలు, పట్టణంలో రూ.25-50 లక్షలు), భద్రతా ప్రమాణాలపై అవగాహన ముఖ్యం. LPG గ్యాస్ ఏజెన్సీ వ్యాపారం యువ పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షిస్తోంది. స్థిరమైన డిమాండ్, దీర్ఘకాలిక ఆదాయం అవకాశాల కారణంగా చాలామంది ఈ వ్యాపారంపై ఆసక్తి చూపుతున్నారు. అయితే LPG డిస్ట్రిబ్యూటర్‌షిప్ ప్రారంభించాలంటే ప్రభుత్వ నిబంధనలు, పెట్టుబడి, భద్రతా ప్రమాణాలపై స్పష్టమైన అవగాహన అవసరమని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి ప్రభుత్వ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సమయానుసారం గ్యాస్ ఏజెన్సీల కోసం నోటిఫికేషన్లు విడుదల చేస్తాయి. దరఖాస్తుదారు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. సాధారణంగా 21 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాన్ని బట్టి భూమి, గోదాం స్థలం, కార్యాలయ సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి. పెట్టుబడి విషయానికి వస్తే, ప్రాంతాన్ని బట్టి ప్రారంభ వ్యయం మారుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న స్థాయి ఏజెన్సీ ప్రారంభించడానికి సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు అవసరం కావచ్చు. పట్టణ ప్రాంతాల్లో అయితే గోదాం, ట్రాన్స్‌పోర్ట్, భద్రతా పరికరాలు, సిబ్బంది ఖర్చులు కలిపి రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు పెట్టుబడి అవసరమవుతుందని వ్యాపార నిపుణులు చెబుతున్నారు. లాభాల పరంగా చూస్తే, ప్రతి గ్యాస్ సిలిండర్‌పై కంపెనీలు డీలర్లకు నిర్ణీత కమిషన్ ఇస్తాయి. నెలకు వేల సంఖ్యలో సిలిండర్ల సరఫరా జరిగే ప్రాంతాల్లో మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. అదనంగా కొత్త కనెక్షన్లు, స్టౌవ్‌లు, రెగ్యులేటర్లు, కమర్షియల్ సిలిండర్ల విక్రయాల ద్వారా కూడా ఆదాయం పొందవచ్చు. అయితే ఈ వ్యాపారంలో సవాళ్లు కూడా ఉన్నాయి. భారీ ప్రారంభ పెట్టుబడి, కఠిన భద్రతా నిబంధనలు, గోదాం అనుమతులు, అగ్నిమాపక శాఖ క్లియరెన్స్ వంటి అంశాలు తప్పనిసరిగా పూర్తి చేయాలి. అలాగే గ్యాస్ సరఫరా ఆలస్యం, రవాణా ఖర్చులు, పోటీ వంటి అంశాలు లాభాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం సరైన ప్రాంతం ఎంపిక చేసి, వినియోగదారులకు వేగవంతమైన సేవ అందిస్తే గ్యాస్ ఏజెన్సీ దీర్ఘకాలంలో స్థిరమైన ఆదాయం ఇచ్చే వ్యాపారంగా మారే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

# పర్సనల్ లోన్ రిజెక్ట్ అయిందా? రెండో సారి అప్లైకి ఈ మార్పులు చేసుకోండి!




పర్సనల్ లోన్ తిరస్కరణ నిరాశపరిచే విషయం. తక్కువ క్రెడిట్ స్కోర్, అధిక జువీ× భారం, పత్రాల్లో తప్పులు రుణ తిరస్కరణకు ప్రధాన కారణాలు. వెంటనే మళ్లీ దరఖాస్తు చేయకుండా, మీ క్రెడిట్ రిపోర్ట్‌ను సరిచూసుకోండి. క్రెడిట్ స్కోర్ మెరుగుపరచుకుని, ఆర్థిక క్రమశిక్షణ పాటించి, సరైన పత్రాలతో దరఖాస్తు చేస్తే లోన్ ఆమోదం పొందే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. పర్సనల్ లోన్ రిజెక్ట్ అవ్వడం చాలా మందికి నిరాశ కలిగించే విషయం. ముఖ్యంగా అత్యవసర సమయంలో డబ్బు అవసరమైనప్పుడు ఇది మరింత ఆందోళనకు గురిచేస్తుంది. అయితే ఆర్థిక నిపుణుల ప్రకారం చాలా రుణ తిరస్కరణలు యాదృచ్ఛికంగా జరగవు. రుణదాతలు కొన్ని నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారు. ఆ కారణాలను అర్థం చేసుకుంటే, తదుపరి దరఖాస్తులో ఆమోదం పొందే అవకాశాలను మెరుగుపరచుకోవచ్చు. రుణం తిరస్కరణకు తక్కువ క్రెడిట్ స్కోర్, అధిక జువీ× భారం, క్రెడిట్ కార్డుల అధిక వినియోగం, అస్థిర ఆదాయం లేదా తరచూ ఉద్యోగ మార్పులు ప్రధాన కారణాలుగా ఉంటాయి. కొన్నిసార్లు పత్రాల్లో చిన్న పొరపాట్లు లేదా తప్పు సమాచారం కూడా రుణాన్ని తిరస్కరించే పరిస్థితిని తీసుకురావచ్చు. అందుకే ముందుగా క్రెడిట్ రిపోర్ట్‌ను పరిశీలించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. రుణం తిరస్కరించబడిన వెంటనే మళ్లీ దరఖాస్తు చేయడం మంచిది కాదని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రతి కొత్త దరఖాస్తు క్రెడిట్ రిపోర్ట్‌లో హార్డ్ ఎంక్వైరీగా నమోదు అవుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ దరఖాస్తులు చేయడం వల్ల క్రెడిట్ స్కోర్ మరింత దెబ్బతినే ప్రమాదం ఉంది. కనీసం కొన్ని వారాలు వేచి ఉండి, సమస్యలను సరిచేసుకుని తిరిగి ప్రయత్నించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పటికే ఉన్న జువీ×లు, క్రెడిట్ కార్డ్ బకాయిలను సమయానికి చెల్లించడం ద్వారా క్రెడిట్ ప్రొఫైల్‌ను మెరుగుపరచుకోవచ్చు. అలాగే క్రెడిట్ వినియోగాన్ని పరిమితిలో ఉంచడం కూడా ముఖ్యమని చెబుతున్నారు. అవసరం లేని రుణాలను తగ్గించడం ద్వారా రుణదాతల దృష్టిలో విశ్వసనీయత పెరుగుతుంది. పత్రాల్లోని వివరాలను మరోసారి జాగ్రత్తగా పరిశీలించుకోవడం కూడా కీలకం. పాన్, ఆధార్, బ్యాంక్ ఖాతా, ఆదాయ రుజువులు సరైనవిగా ఉండాలి. అవసరమైతే మంచి ఆదాయం, క్రెడిట్ చరిత్ర కలిగిన సహ-దరఖాస్తుదారుని చేర్చడం ద్వారా అవకాశాలు మెరుగుపడవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం రుణ తిరస్కరణను ఓటమిగా కాకుండా ఒక హెచ్చరికగా తీసుకోవాలి. సరైన ప్రణాళిక, మెరుగైన ఆర్థిక క్రమశిక్షణ, బలమైన క్రెడిట్ ప్రొఫైల్‌తో మళ్లీ దరఖాస్తు చేస్తే రుణ ఆమోదం పొందే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.

# ఫ్రంట్ లోడ్ ఎం టాప్ లోడ్ మీ ఇంటికి ఏ వాషింగ్ మెషీన్ బెస్ట్..? ఇవి పక్కా తెలుసుకోండి..



ఇంట్లోకి కొత్తగా వాషింగ్ మెషీన్ కొనాలనుకుంటున్నారా? అయితే షాపుకెళ్లగానే వచ్చే మొదటి కన్ఫ్యూజన్.. ఫ్రంట్ లోడ్ కొనాలా? టాప్ లోడ్ కొనాలా?. డిజైన్ చూసి ఫ్రంట్ లోడ్ కొంటే బడ్జెట్ తలకిందులవుతుంది, ఆఫర్ చూసి టాప్ లోడ్ కొంటే నీళ్లు, కరెంట్ బిల్లులు షాక్ ఇస్తాయి.. మరి మీ ఇంటికి, మీ బడ్జెట్‌కు ఏ మెషీన్ పక్కాగా సెట్ అవుతుందో.. ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ రోజుల్లో ప్రతి ఇంట్లోనూ వాషింగ్ మెషీన్ ఒక అత్యవసర వస్తువుగా మారిపోయింది. అయితే కొత్తగా వాషింగ్ మెషీన్ కొనాలని షాపుకో లేదా ఆన్‌లైన్ సైట్లకో వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరినీ వేధించే ఏకైక ప్రశ్న.. ఫ్రంట్ లోడ్ మెషీన్ కొనాలా? లేక టాప్ లోడ్ మెషీన్ కొనాలా?. రెండు చూడటానికి అద్భుతంగానే కనిపిస్తాయి, కంపెనీలు కూడా తమ మోడళ్లే బెస్ట్ అని కలరింగ్ ఇస్తాయి. కానీ కేవలం డిజైన్ లేదా ఆఫర్ల ధర చూసి కొంటే తర్వాత ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎందుకంటే ఈ రెండింటి మధ్య కేవలం బట్టలు వేసే విధానంలోనే కాదు.. క్లీనింగ్, నీరు, కరెంట్ వినియోగంలోనూ చాలా తేడాలు ఉన్నాయి. వాషింగ్ మెషీన్ కొనేటప్పుడు మన అవసరాలు, బడ్జెట్. ఇంటి రకాన్ని బట్టి సరైన దాన్ని ఎంచుకోవాలి.

**ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్**

ఈ మెషీన్లలో బట్టలను ముందు వైపు ఉన్న డోర్ ద్వారా లోడ్ చేస్తారు. ఇవి బట్టలను ఉతకడానికి డ్రమ్‌ను గుండ్రంగా తిప్పుతాయి. దీనివల్ల బట్టలు చాలా లోతుగా, నీట్‌గా క్లీన్ అవుతాయి. ఇందులో నీరు, డిటర్జెంట్ చాలా తక్కువగా ఖర్చవుతాయి. అలాగే ఖరీదైన, సున్నితమైన దుస్తులు పాడవకుండా ఇవి బాగా కేర్ తీసుకుంటాయి. అయితే ఇవి టాప్ లోడ్ మెషీన్ల కంటే ధర చాలా ఎక్కువ. అంతేకాకుండా బట్టలు వేయాలన్నా, తీయాలన్నా కిందకు వంగవలసి ఉంటుంది. నడుము నొప్పి ఉన్నవారికి లేదా ఇంట్లోని వృద్ధులకు ఇది కొంత కష్టంగా అనిపించవచ్చు.

**టాప్ లోడ్ వాషింగ్ మెషీన్**

భారతదేశంలో మెజారిటీ ఇళ్లలో ఈ రకమైన మెషీన్లనే ఎక్కువగా ఇష్టపడతారు. ఇందులో బట్టలను పైనుంచి లోడ్ చేస్తారు. వీటి ధర అందరికీ అందుబాటులో ఉంటుంది. నిలబడే బట్టలు వేయవచ్చు, తీయవచ్చు కాబట్టి వాడకం చాలా ఈజీ. వీటి వాష్ సైకిల్స్ చాలా త్వరగా పూర్తవుతాయి, తద్వారా సమయం ఆదా అవుతుంది. ఉతికే మధ్యలో కూడా అదనపు బట్టలను యాడ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఇవి ఫ్రంట్ లోడ్ అంత పవర్‌ఫుల్‌గా బట్టలను క్లీన్ చేయలేవు. అంతేకాకుండా వీటికి నీటి వినియోగం చాలా ఎక్కువగా ఉంటుంది.

**నీరు, కరెంట్ ఆదా చేయడంలో ఏది తోపు?**

పొదుపు విషయానికి వస్తే ఖచ్చితంగా ఫ్రంట్ లోడ్ మెషీన్లదే పైచేయి. ఇవి తక్కువ నీటితోనే బట్టలను అద్భుతంగా క్లీన్ చేయగలవు. డిటర్జెంట్ కూడా తక్కువ పడుతుంది. అయితే రోజుకు నాలుగైదు సార్లు బట్టలు ఉతకాల్సి వచ్చే పెద్ద కుటుంబాలు ఉన్నచోట, వేగంగా పనవ్వడం కోసం టాప్ లోడ్ మెషీన్లు ఎక్కువ ప్రాక్టికల్‌గా ఉపయోగపడతాయి.

**ఏది కొనాలి?**

మీకు బెస్ట్ క్లీనింగ్ కావాలి, నీటి కొరత ఉంది, బట్టలు ఎక్కువ కాలం మన్నికగా ఉండాలి అనుకుంటే.. బడ్జెట్ కొంచెం ఎక్కువైనా ఫ్రంట్ లోడ్ మెషీన్ బెస్ట్ ఛాయిస్. మీ బడ్జెట్ లిమిటెడ్‌గా ఉండి, వంగే పని లేకుండా ఈజీగా, ఫాస్ట్‌గా వాషింగ్ అయిపోవాలి అనుకుంటే..

# ప్రతినెలా రూ.9,250 ఇన్‌కమ్..! అదిరిపోయే స్కీమ్ తెచ్చిన కేంద్ర ప్రభుత్వం




మార్కెట్ ఒడిదొడుకులతో సంబంధం లేకుండా, పెట్టిన పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటూ.. ప్రతి నెల ఒక నిర్దిష్టమైన ఆదాయం రావాలని కోరుకునేవారికి ఒక అద్భుతమైన అవకాశం అందుబాటులో ఉంది. ముఖ్యంగా రిటైర్ అయిన ఉద్యోగులకు, సీనియర్ సిటిజన్లకు, సురక్షితమైన పెట్టుబడి మార్గాలను వెతుకుతున్నవారికి ఈ పథకం ఒక వరంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వ రక్షణతో నడిచే పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ద్వారా ఎలాంటి రిస్క్ లేకుండా ప్రతి నెల స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చు. ఈ పథకం కాలపరిమితి ఐదేళ్లు ఉంటుంది. ప్రస్తుతం ఈ స్కీమ్‌పై కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 7.4 శాతం వడ్డీని అందిస్తోంది. మార్కెట్ హెచ్చుతగ్గులతో ఈ వడ్డీ రేటుకు ఎటువంటి సంబంధం ఉండదు. అంటే మీరు ఇన్వెస్ట్ చేసిన ప్రతి 100 రూపాయలకు ఏడాదికి రూ.7.40 వడ్డీ వస్తుంది. ఈ వార్షిక వడ్డీని 12 నెలలకు విభజించి, ప్రతి నెల అకౌంట్‌లో జమ చేస్తారు. దీనివల్ల నెలవారీ ఖర్చుల కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. ఐదేళ్ల మెచ్యూరిటీ కాలం పూర్తయిన తర్వాత మీరు పెట్టిన అసలు మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తారు.

**గరిష్టంగా ఎంత ఇన్వెస్ట్ చేయవచ్చు?**

పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో కనీసం రూ.1,000 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. ఆపై రూ.1,000 గుణిజాల్లో ఎంతైనా డిపాజిట్ చేయవచ్చు. అయితే ఇందులో పెట్టుబడి పెట్టడానికి కొన్ని గరిష్ట పరిమితులు ఉన్నాయి. సింగిల్ అకౌంట్: ఒక వ్యక్తి తన పేరు మీద గరిష్టంగా రూ.9,00,000 వరకు డిపాజిట్ చేయవచ్చు. దీనివల్ల ఏడాదికి రూ.66,600 వడ్డీ లభిస్తుంది. అంటే ప్రతి నెల సుమారు రూ.5,550 ఆదాయం అందుతుంది. జాయింట్ అకౌంట్: ఇద్దరు లేదా ముగ్గురు కలిసి జాయింట్ అకౌంట్ ఓపెన్ చేస్తే గరిష్టంగా రూ.15,00,000 వరకు ఇన్వెస్ట్ చేయవచ్చు. దీని ద్వారా ఏడాదికి రూ.1,11,000 వడ్డీ వస్తుంది. అంటే ప్రతి నెల ఖాతాదారులకు రూ.9,250 చేతికి అందుతుంది.

**అర్హతలు నిబంధనలు**


భారతదేశంలో నివసించే ఏ పౌరుడైనా ఈ ఖాతాను తెరవవచ్చు. ఒకరు ఒంటరిగా గానీ, లేదా ముగ్గురు వ్యక్తులు కలిసి జాయింట్ అకౌంట్‌గా గానీ దీనిని నిర్వహించవచ్చు. మైనర్ల తరపున వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు అకౌంట్ ఓపెన్ చేసే సదుపాయం ఉంది. 10 సంవత్సరాల వయసు పైబడిన మైనర్లు ఈ ఖాతాను సొంతంగా కూడా ఆపరేట్ చేసుకోవచ్చు. ఒక ఖాతాలో ఒకేసారి మాత్రమే లంప్‌సమ్ (మొత్తంగా) అమౌంట్ డిపాజిట్ చేయాలి. అకౌంట్ ఓపెన్ చేసిన మొదటి ఏడాది వరకు డబ్బులు వెనక్కి తీసుకోవడానికి వీలుండదు. ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో ఐదేళ్ల కంటే ముందే అకౌంట్ క్లోజ్ చేయాలనుకుంటే కొంత పెనాల్టీ విధిస్తారు. అకౌంట్ తెరిచిన ఒకటి నుంచి మూడేళ్ల లోపు క్లోజ్ చేస్తే డిపాజిట్ సొమ్ము నుంచి 2 శాతం కట్ చేస్తారు. అదే మూడు సంవత్సరాల తర్వాత క్లోజ్ చేస్తే 1 శాతం నిధులు కోత విధిస్తారు. ఒకవేళ అకౌంట్ హోల్డర్ అకాల మరణం చెందితే, డిపాజిట్ చేసిన పూర్తి సొమ్మును వడ్డీతో సహా నామినీకి అందజేస్తారు.

**ముఖ్య విషయాలు**

ఈ స్కీమ్ ద్వారా వచ్చే నెలవారీ వడ్డీని విత్‌డ్రా చేసుకోకుండా అకౌంట్‌లోనే వదిలేస్తే, దానిపై అదనంగా ఎలాంటి వడ్డీ రాదు. అలాగే ఆ వడ్డీ చక్రవడ్డీగా మారదు. అయితే, ఈ ఇబ్బంది లేకుండా ఉండటానికి ఆటో-క్రెడిట్ (జుజు) సదుపాయం ద్వారా ప్రతి నెల వచ్చే వడ్డీని నేరుగా పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాలోకి లేదా బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేసుకోవచ్చు. ఐదేళ్ల తర్వాత ఈ ఖాతాను పొడిగించే అవకాశం ఉండదు. ఒకవేళ మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత కూడా డబ్బును విత్‌డ్రా చేసుకోకపోతే, సాధారణ పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాకు వర్తించే వడ్డీ మాత్రమే లభిస్తుంది. పెట్టుబడి భారీగా పెరగకపోయినా, రూపాయి నష్టం లేకుండా ప్రతి నెల స్థిరమైన లాభాన్ని ఇచ్చే నమ్మకమైన సాధనం కోసం చూసేవారికి పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒక చక్కని ఆర్థిక భరోసా.

# గుడ్‌న్యూస్ భారీ పతనం తులంపై రూ.5 వేలు తగ్గిన బంగారం ధర..!




అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ఆర్థిక అనిశ్చితి, అమెరికాలో ద్రవ్యోల్బణ భయాలు ప్రభావంతో బంగారం ధరలు మరోసారి ఒత్తిడికి గురయ్యాయి. మార్కెట్‌లో 24 క్యారెట్లు, 22 క్యారెట్లు, 18 క్యారెట్ల బంగారం ధరలు తగ్గగా, వెండి ధరలు కూడా..

క్రమంగా దిగి వస్తున్న బంగారం ధరలకు నాలుగైదు రోజుల కిందట ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. అయితే రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న బంగారం, వెండి ధరలు రెండు రోజుల నుంచి మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. నాలుగు రోజుల కిందట తులం బంగారం ధర రూ.1,62,000లకుపైగా వెళ్లగా, ప్రస్తుతం భారీగానే దిగి వచ్చింది.

**1 / 5**

మే 13వ తేదీన తులం బంగారం ధర రూ.1,62,000 ఉండగా, మే 16వ తేదీన అంటే మూడు రోజుల్లోనే భారీగా దిగి వచ్చింది. ప్రస్తుతం మే 16న మధ్యాహ్నం సయమానికి తులం బంగారంపైఊ రూ.980 రూపాయలు తగ్గుముఖం పట్టింది. ధర తగ్గిన తర్వాత తులం బంగారం ధర రూ.1,56,930 వద్దకు చేరుకుంది. అంటే ఈ మూడు రోజుల్లోనే 5 వేలకుపైగా దిగి వచ్చింది.

**2 / 5**

అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.900 వరకు తగ్గి రూ.1,43,850 వద్ద కొనసాగుతోంది. అదే 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 730 రూపాయలు దిగి వచ్చి ప్రస్తుతం రూ.1,17,700 వద్ద కొనసాగుతోంది. ఒక్కసారిగా పెరిగిన బంగారం ధరలు.. అదే స్థాయిలో దిగి రావడం కొంత ఉపశమనం కలుగుతుందనే చెప్పాలి. కొన్ని రోజుల్లో పెళ్లిళ్ల సీజన్ మొదలు కానుంది. ధరలు పెరిగినట్లయితే సామాన్యులకు పెను భారంగా మారనుంది.

**3 / 5**

వెండి కూడా భారీగానే దిగి వచ్చింది. కిలో పై ఏకంగా10 వేల రూపాయల వరకు తగ్గింది. ప్రస్తుతం వెండి ధర రూ.2,80,000 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్, చెన్నై, కేరళలో మాత్రం కాస్త ఎక్కువగా ఉంది. ఇక్కడ రూ.2,90,000 వద్ద ట్రేడవుతోంది. అంటే ఇతర ప్రాంతాలకంటే ఈ మూడు ప్రాంతాల్లో రూ.10 వేల వరకు ఎక్కువగా ఉందనే చెప్పాలి.

**4 / 5**

హైదరాబాద్, విజయవాడలలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,56,930 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 1,43,850 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ఆర్థిక అనిశ్చితి, అమెరికాలో ద్రవ్యోల్బణ భయాలు ప్రభావంతో బంగారం ధరలు మరోసారి ఒత్తిడికి గురయ్యాయి. మార్కెట్‌లో 24 క్యారెట్లు, 22 క్యారెట్లు, 18 క్యారెట్ల బంగారం ధరలు తగ్గగా, వెండి ధరలు కూడా భారీగా పడిపోయాయి. ముఖ్యంగా కిలో వెండి ధర ఒక్కరోజులోనే రూ.10 వేల వరకు తగ్గడం మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# సామాన్యులకు షాక్ మళ్లీ పెట్రోల్, డీజిల్ భారం? ఈ సారి లీటరుకు

సామాన్యుడికి మరో షాక్ తగిలే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పెరుగుతుండటంతో దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి ఎగబాకే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. వచ్చే 2 నుంచి 3 వారాల్లో లీటరుకు రూ.10 వరకు ధరలు పెరగొచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. దేశ ప్రజలపై మరోసారి పెట్రో వడ్డనకు రంగం సిద్ధమయ్యింది. రాబోయే 2-3 వారాల్లో పెట్రో ధరలు లీటర్‌కు రూ.10 పెరిగే అవకాశమున్నట్టు ఆర్థిక రంగ నిపుణులు వెల్లడించారు. ఇప్పటికే లీటర్‌పై మూడు రూపాయలు పెంచినప్పటికి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఇంకా భారీ నష్టాల్లోనే ఉన్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు కూడా పెరగడంతో మరోసారి ధరలు పెంచకతప్పని పరిస్థితి ఉందని అంటున్నారు. ధరల పెరుగుదలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం వసూలును తాత్కాలికంగా నిలిపివేసింది. అలాగే ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు కూడా తమ లాభాలను వదులుకుని అధిక వ్యయాన్ని సొంతంగా భరించాయి. ఇంధన ధరలను రూ.3కి పెంచక తప్పలేదు. అయినప్పటికీ ఈ స్వల్ప పెరుగుదల కంపెనీల రోజువారీ నష్టాలను కొంతమేర తగ్గించిందే తప్ప, పూర్తిగా తొలగించలేకపోయింది. విశ్లేషకుల అంచనా ప్రకారం.. ధరలను ఒక్కసారిగా భారీగా పెంచాల్సిన పరిస్థితి ఉన్నా, దశలవారీగా చిన్న చిన్న పెంపులతో అమలు చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ఏ రూపంలో పెరిగినా చివరకు భారమంతా సామాన్యుడిపైనే పడనుంది. ఆర్థిక నిపుణులు చెబుతున్నదేమిటంటే.. ఇంధన ధరలు పెరిగితే దాని ప్రభావం కేవలం వాహనదారులపైనే కాదు. రవాణా ఖర్చులు పెరగడంతో కూరగాయలు, పాలు, నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ధరలు కూడా పెరిగితే గృహిణుల బడ్జెట్‌పై మరింత ఒత్తిడి పడొచ్చని హెచ్చరిస్తున్నారు. వసాయ రంగంపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. డీజిల్ ధరలు పెరిగితే ట్రాక్టర్లు, నీటి మోటార్లు, రవాణా ఖర్చులు పెరిగి రైతుల వ్యయభారం అధికమవుతుంది. చివరకు ఆ ప్రభావం మార్కెట్‌లో సరుకుల ధరల రూపంలో వినియోగదారుడికే తాకుతుంది. ఆర్థికవేత్తల అంచనా ప్రకారం.. పెట్రోల్, డీజిల్, పాలు, ధరల పెరుగుదల కలిపి దేశ ద్రవ్యోల్బణాన్ని సుమారు 0.42 శాతం వరకు పెంచే అవకాశం ఉంది. ఇప్పటికే పెరుగుతున్న జీవన వ్యయంతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది మరో ఆర్థిక దెబ్బగా మారొచ్చని భావిస్తున్నారు.



## అభిమానికి రోహిత్ క్షమాపణ.. ఎందుకంటే?



ముంబై ఇండియన్స్ స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ తన అభిమానికి క్షమాపణ చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విషయంలోకి వెళితే.. ముంబై ఇండియన్స్ గత మ్యాచ్‌ను ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ఆడింది. పూర్తి వన్‌సైడ్‌గా జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై 4 వికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది. దకేకేఆర్‌కు సొంత స్టేడియం కావడంతో ఆ జట్టుకు భారీగా అభిమానులు వచ్చినప్పటికీ, ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్ కూడా కొంతమంది ఉన్నారు. ఈ నేపథ్యంలో మ్యాచ్ ముగిసిన తర్వాత చాలా మంది అభిమానులు ముంబై ఇండియన్స్ బస చేసే హోటల్ ముందు ఆటగాళ్ల కోసం నిరీక్షించారు. ముఖ్యంగా రోహిత్ శర్మను చూడడం కోసం చాలాసేపు ఎదురుచూశారు. అందులోనే ఒక చిన్న అమ్మాయి కూడా ఉంది. రోహిత్ బయటకు వచ్చినప్పటికీ ఆ అమ్మాయిని పట్టించుకోలేదు. దీంతో ఆ అమ్మాయి ఎమోషనల్ అయ్యి ఏడ్వడం ప్రారంభించింది. దీనిని వీడియో తీసిన కొందరు అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేశారు. వీడియోను చూసిన రోహిత్ శర్మ వెంటనే క్షమాపణతో కూడిన వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 'టెన్షన్, గందరగోళం మధ్య వీటన్నింటిని పట్టించుకోవడం కాస్త కష్టమని రోహిత్ తెలిపాడు. అయితే నాకోసం నిరీక్షించిన చిన్న అమ్మాయిని కలవకపోడం బాధగా అనిపించింది. నా చర్య పట్ల క్షమాపణ చెబుతున్నా. మరో విషయం ఏంటంటే ఈసారి ఎప్పుడు కోల్‌కతాకు వచ్చినా ఆ అమ్మాయిని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడుతానని అందరికీ వాగ్దానం చేస్తున్నా.' అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. రోహిత్ ఒక అభిమానికి ఇలా క్షమాపణ చెబుతూ ప్రత్యేకంగా వీడియో విడుదల చేయడంపై అభిమానులు తెగ సంతోషపడిపోయారు. 'రోహిత్ తనను ఇష్టపడే వ్యక్తులను ఎప్పుడు బాధపెట్టడానికి ఇష్టపడడని' కామెంట్లు చేస్తున్నారు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో రోహిత్ శర్మ పెద్దగా రాణించలేకపోయాడు. 13 బంతుల్లో 15 పరుగులు మాత్రమే చేసిన రోహిత్ సౌరభ్ దూబే బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఈ సీజన్‌లో గాయంతో పలు మ్యాచ్‌లకు దూరమైన రోహిత్ 8 మ్యాచ్‌ల్లో 283 పరుగులు సాధించాడు. ఇందులో రెండు అర్ధసెంచరీలున్నాయి. మ్యాచ్ విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. కెప్టెన్ పాండ్యా (26) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం కేకేఆర్ స్వల్ప టార్గెట్‌ను ఛేదించడానికి కష్టపడినప్పటికీ మనీష్ పాండే, రోవ్‌మెన్ పావెల్ మధ్య 64 పరుగుల భాగస్వామ్యం కేకేఆర్‌ను విజయతీరాలకు చేర్చింది. ఇప్పటికే సీజన్ నుంచి నిష్క్రమించిన ముంబై ఇండియన్స్ 13 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది. ముంబై తమ చివరి లీగ్ మ్యాచ్‌ను రాజస్తాన్ రాయల్స్‌తో ఆడనుంది.ద

## లక్నోతో కీలక మ్యాచ్.. ఇవాళ ఓడితే పంజాబ్ ఇంటికే

**లక్నోతో కీలక మ్యాచ్ జరుగనుంది. ఇందులో ఓడితే పంజాబ్ ఇంటి దారి పట్టనుంది.**



ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య కీలక ఫైట్ జరగనుంది. ఏకనా స్టేడియం వేదికగా ఈ రెండు జట్లు తలపడతాయి. రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కాబోతున్న ఈ మ్యాచ్ పంజాబ్ కింగ్స్ కు చాలా కీలకం. ఇందులో గనక ఓడిపోతే, పంజాబ్ ఇంటి దారి పట్టాల్సిందే. 13 పాయింట్లు సాధించిన పంజాబ్ ప్రస్తుతం ఐదో స్థానంలో ఉంది. అయితే ఇవాళ లక్నో పైన గెలిస్తే 15 పాయింట్ల నాలుగో స్థానానికి చేరుతుంది. అదే సమయంలో రాజస్థాన్ రాయల్స్ తన తర్వాతి మ్యాచ్ ఓడిపోవాలి. అప్పుడే ప్లే ఆఫ్స్ కు పంజాబ్ దూసుకు వెళ్తుంది. ఇదంతా జరగాలంటే, ఇవాళ కచ్చితంగా పంజాబ్ గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. టోర్నమెంట్ ప్రారంభంలో వరుసగా ఆరు మ్యాచ్ లు గెలిచిన పంజాబ్ కింగ్స్, ఆ తర్వాత ఆరు ఓడిపోయింది. ఇప్పుడు మరో జట్టు గెలుపోటములపై ఆధారపడాల్సిన దుస్థితి వచ్చింది. అటు లక్నో ఇప్పటికే ఎలిమినేట్ కాగా, పరువు కోసం నేడు బరిలోకి దిగుతోంది.

## లేడీ ఫ్యాన్ కు 'సారీ' చెప్పిన
## రోహిత్ శర్మ- నెట్టింట హిట్ మ్యాన్ పై ప్రశంసలు

**లేడీ అభిమాని కోసం రోహిత్ శర్మ స్పెషల్ వీడియో- నెక్ట్స్ టైమ్ పక్కా అంటూ యువతికి హిట్ మ్యాన్ ప్రామిస్- రోహిత్ 'బంగారం' అంటూ కామెంట్లు**



రోహిత్ శర్మ అంటే అభిమానులకు ఎప్పుడూ ప్రత్యేకమే. అలాగే అభిమానులంటే కూడా రోహిత్ కు స్పెషలే. మరోసారి దీనిని హిట్ మ్యాన్ నిరూపించుకున్నాడు. ఇంతటీ బడా స్టార్ క్రికెటర్ అయినప్పటికీ, తాజాగా ఓ లేడీ ఫ్యాన్ కు రోహిత్ 'సారీ' చెప్పాడు. తనను కలవలేకపోయానని ఏడుస్తూ బాధపడుతున్న ఓ యువతి కోసం రోహిత్ వీడియో సందేశం పంపించాడు. మళ్లీ కోల్ కతాకు వచ్చినప్పుడు ఆ అమ్మాయిని తప్పకుండా కలుస్తానంటూ వీడియోలో చెప్పుకొచ్చాడు. దీంతో ఆ అమ్మాయి ఆనంధానికి అవుధుల్లేకుండా పోయాయి!

ఇదీ జరిగింది!

కోల్ కాతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ముంబయి రీసెంట్ గా కేకేఆర్ తో మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్ సందర్భంగా రోహిత్ ను కలవాలని ఓ లేడీ ఫ్యాన్ స్టేడియానికి వెళ్లింది. హిట్ మ్యాన్ ను కలిసేందుకు కొన్ని గంటల నుంచి వెయిట్ చేస్తున్నానని, అతడని కలవడమే తన డ్రీమ్ అని చెప్పింది. అయితే డ్రెస్సింగ్ రూమ్ నుంచి ప్లేయర్లు ఒక్కొక్కరు వస్తుండగా రోహిత్ కోసం ఆత్రుతగా ఎదురుచూసింది. అతడు రాగానే 'రోహిత్ భాయ్', 'రోహిత్ భాయ్' అంటూ గట్టిగా అరిచింది. అయితే క్రౌడ్ శబ్దం వల్ల రోహిత్ ఆమెను పట్టించుకోకుండా వెళ్లిపోయాడు. అంతే ఒక్కసారిగా ఆ యువతి ఏడ్చేశింది. ఈ మొత్తం సన్నివేశాన్ని పక్కనే ఉన్న ఆమె బంధువు వీడియో రికార్డ్ చేశాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో రోహిత్ దాకా చేరింది. అయితే తనను కలవలేకపోయానన్న బాధతో ఆ ఆమ్మాయి ఏడవడం రోహిత్ ను కలచివేసినట్లుంది. దీంతో ఆమెకు సారీ చెబుతూ హిట్ మ్యాన్ ఓ వీడియో చేశాడు. 'హాయ్, జినియా! ఈడెన్ గార్డెన్స్ లో నిన్ను కలవలేకపోయినందుకు నన్ను క్షమించు. నీ వీడియో చూశాను. నాకూ బాధేసింది. అయితే క్రౌడ్ ఎక్కువగా ఉండడం వల్ల కొన్నిసార్లు ఎవరు పిలుస్తున్నారో గుర్తుపట్టడం కష్టంగా ఉంటుంది. నేనూ అలాగే మిస్ అయినట్లు ఉన్నాను. కానీ, నెక్ట్స్ ఈడెన్ గార్డెన్స్ కు వచ్చినప్పుడు మాత్రం నిన్ను కచ్చితంగా కలుస్తాను' అని వీడియో షేర్ చేశాడు. ఈ వీడియో ఓ అభిమాని ద్వారా సదరు యువతికి చేరింది. తన వీడియోకు రోహిత్ రెస్పాన్స్ ఇవ్వడంతో హ్యాపీగా ఫీల్ అయ్యింది. మహిళా అభిమానికి సారీ చెబుతూ రోహిత్ చేసిన వీడియో వైరల్ అయ్యింది. ఆయన రేంజ్ స్టార్ అభిమానికి సారీ చెప్పడంతో హిట్ మ్యాన్ పై ప్రశంసలు కురుస్తున్నాయి. రోహిత్ తన అభిమానులను ఎప్పుడూ నిరాశ పర్చడని, అతడి బంగారం అంటూ పోస్టులు షేర్ చేస్తున్నారు.

ఆఖరి మ్యాచ్

ఇక ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో ముంబయికి ఇంకా ఒక మ్యాచే మిగిలింది. ఆదివారం (మే 24) మధ్యాహ్నం 3.30 గంటలకు రాజస్థాన్ రాయల్స్ తో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్ కు ముంబయి వాంఖడే స్టేడియం వేదిక కానుంది. ఇది ముంబయికి పెద్దగా అవసరం లేకున్నా, రాజస్థాన్ కు మాత్రం కీలకమైన మ్యాచ్. ప్లేఆఫ్స్ కు చేరుకోవాలంటే ఈ మ్యాచ్ లో తప్పక నెగ్గాల్సిందే! ప్రస్తుతం 14 పాయింట్లతో ఉన్న రాజస్థాన్ 16 పాయింట్లతో బెర్త్ ఖరారు చేసుకుంటుంది. ఒకవేళ ఓడితే పంజాబ్ కింగ్స్, కోల్ కతా నైట్ రైడర్స్ కు ఛాన్స్ ఉంటుంది. రోహిత్ ఈ మ్యాచ్ లో బరిలో దిగనున్నాడు. ఇప్పటిదాకా 8 మ్యాచ్ లు ఆడిన హిట్ మ్యాన్ 283 పరుగులు చేశాడు. ఇందులో రెండుసార్లు 50+ స్కోర్లు నమోదు చేశాడు. ఇక ఆఖరి మ్యాచ్ లో రాజస్థాన్ పైనా భారీ ఇన్నింగ్స్ తో చెలరేగిపోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ మ్యాచ్ తప్పితే మళ్లీ వచ్చే ఏడాదే రోహిత్ టీ20ల్లో కనిపిస్తాడు.

## ట్రావిస్ హెడ్‌తో వివాదం- షేక్‌హ్యాండ్ ఇవ్వని విరాట్-ఉప్పల్ లో హైడ్రామా

**విరాట్ కోహ్లీ వర్సెస్ ట్రావిస్ హెడ్- మైదానంలో స్టార్ ప్లేయర్ల మధ్య వాగ్వాదం- వీడియో వైరల్**



సన్ రైజర్స్ హైదరాబాద్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ లో జరిగిన ఓ సంఘటన క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ మ్యాచ్ లో ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లీ- సన్ రైజర్స్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ మధ్యలో మాటల యుద్ధం ఉప్పల్ స్టేడియాన్ని హీటెక్కించింది. ఇది తీవ్ర వివాదానికి దారి తీసింది. దీంతో మ్యాచ్ అనంతరం షేక్ హ్యాండ్ ఇచ్చుకునే సమయంలో ట్రావిస్ హెడ్ ను విరాట్ పట్టించుకోకుండా వెళ్లిపోయాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే ప్రతీ మ్యాచ్ అనంతరం గేమ్ స్పిరిట్ లో భాగంగా ఇరుజట్ల ఆటగాళు ఎదురెదురుగా వచ్చి ఒకరినొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటారు. ఈ మ్యాచ్ లోనూ అది జరిగింది. ప్లేయర్లు లైన్ లో వస్తుండగా విరాట్- హెడ్ ఎదురుపడ్డారు. ఈ క్రమంలో హెడ్ ఉత్సాహంగా చేయి చాచాడు. కానీ విరాట్ మాత్రం తీవ్ర అసంతృప్తి, కోపంతో హెడ్ ను పట్టించుకోలేదు. అతడిని దాటవేస్తూ ఆ తర్వాత లైన్ లో ఉన్న ఇషాన్ కిషన్ కు షేక్ హ్యాండ్ ఇచ్చాడు. దీంతో హెడ్ షాక్ కు గురైయ్యాడు. జరిగిన దానిని వెంటనే గమనించిన హెడ్ కూడా ఇతర ప్లేయర్లకు షేక్ హ్యాండ్ ఇస్తూ ముందుకు సాగిపోయాడు.

ఇదీ వివాదం!

సెంకడ్ ఇన్నింగ్స్ లో ఆర్సీబీ 256 పరుగుల ఛేదనలో దిగింది. ఓపెనర్లుగా వెంకటేశ్ అయ్యర్, విరాట్ కోహ్లీ వచ్చారు. అయితే తొలి ఓవర్లోనే హెడ్ స్లెడ్జింగ్ కు పాల్పడుతూ విరాట్ ను రెచ్చగొట్టాడు. దీనికి విరాట్ తనదైన రీతిలో ఘాటుగా స్పందించాడు. 'నువ్వు వచ్చి ఆఫ్ స్పిన్ బౌలింగ్ చెయ్' అంటూ హెడ్ పై మండిపడ్డాడు. అంతేకాకుండా అతడిపైపు 'ఇంపాక్ట్ ప్లేయర్' సిగ్నల్ చూపిస్తూ సైగ చేశాడు అన్నాడు. దీంతో మైదానం ఒక్కసారిగా హీటెక్కింది. యితే ఆ తర్వాత కాసేపటికే విరాట్ కోహ్లీని సాకిబ్ హుస్సేన్ ఔట్ చేశాడు. దీంతో విరాట్ ఈ మ్యాచ్ లో 11 బంతులు ఆడి 15 పరుగులు చేసి పెవిలియన్ కు చేరాడు. సాధారణంగా సన్ రైజర్స్ హెడ్ ను ఈ సీజన్ లో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దింపుతుంది. బ్యాటింగ్ చేసిన అనంతరం హెడ్ డగౌట్ లో కూర్చుంటున్నాడు. అందుకే హెడ్ ను 'బ్యాటింగ్ చేశావుగా, ఇంకేటి వెళ్లి కూర్చొ ఎలాగు నువ్వు ఇంపాక్ట్ ప్లేయర్ వి కదా' అని అతడిని విరాట్ ట్రోల్ చేశాడన్నమాట! అయితే ఈ మ్యాచ్ లో హెడ్ తుది జట్టులోనే ఉన్నాడు. అందుకే బ్యాటింగ్, బౌలింగ్ రెండూ చేశాడు. అయితే మ్యాచ్ అనంతరం ఈ వివాదాన్ని హెడ్ మర్చిపోయినట్లున్నాడు. కానీ విరాట్ మాత్రం అదే కోపంతో షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు వచ్చిన హెడ్ ను పట్టించుకోలేదు.

ఆల్ రౌండ్ ప్రదర్శన

ఈ మ్యాచ్ లో హెడ్ ఆల్ రౌండ్ ప్రదర్శన చేశాడు. తొలుత అభిషేక్ తో కలిసి మెరుపు ఆరంభం అందించాడు. 16 బంతుల్లోనే 26 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు బాదాడు. అయితే జోరుమీదున్న హెడ్ ను 3.6 ఓవర్ వద్ద రసిఖ్ ధార్ క్లీన్ బౌల్డ్ చేశాడు. హెడ్ స్వల్ప స్కోరుకే వెనుదిరిగినా, అతడు అందించిన మెరుపు అరంభం భారీ స్కోర్ కు బాటలు వేసింది. ఇక రెండో ఇన్నింగ్స్ చివర్లో ఒక ఓవర్ బౌలింగ్ కూడా చేశాడు. 7 పరుగులిచ్చి అతడు సెట్ బ్యాటర్ రజత్ పాటీదార్ ను ఔట్ చేశాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, సొంతగడ్డ ఉప్పల్ లో ఆర్సీబీని సన్ రైజర్స్ 55 పరుగుల తేడాతో ఓడించింది. 256 పరుగుల భారీ ఛేదనలో ఆర్సీబీ 20 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 200 పరుగులు చేసింది. కెప్టెన్ రజత్ పాటీదార్ (56), వెంకటేశ్ అయ్యర్ (44) రాణించారు. సన్ రైజర్స్ బౌలర్లలో ఇషాన్ మలింగ 2, హెడ్, సాకిబ్ హుస్సేన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. అయితే హైదరాబాద్ ఈ మ్యాచ్ లో 91 పరుగుల తేడాతో నెగ్గి ఉంటే టాప్ 2లో ప్లేస్ దక్కించుకునేది. కానీ గెలుపు అంతరం తక్కువ ఉండడంతో ఆర్సీబీనే టాప్ ప్లేస్ లో ఉంది.

## ఐపీఎల్ హిస్టరీలోనే తోపు ప్లేయర్లు వీళ్లే.. టాప్-5లో నలుగురు మనోళ్లే..

**భారతీయ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటేనే పరుగుల సునామీ, రికార్డుల మోత. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ టీ20 లీగ్‌లో తమ అద్భుతమైన బ్యాటింగ్ ప్రతిభతో అభిమానులను ఊర్రూతలూగించి, టోర్నీ చరిత్రలోనే అత్యధిక పరుగులు సాధించిన టాప్-5 దిగ్గజ ఆటగాళ్లపై ఓ ప్రత్యేక విశ్లేషణ. ఐపీఎల్ సామ్రాజ్యాన్ని ఏలుతున్న ఆ రన్ మెషీన్ల వివరాలను ఓసారి చూద్దాం..**



ఐపీఎల్ హిస్టరీ గురించి మాట్లాడుకుంటే అందరికంటే ముందుగా వినిపించే పేరు విరాట్ కోహ్లీ. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తరపున 2008 తొలి సీజన్ నుంచి నేటి వరకు ఒకే ఫ్రాంచైజీకి ఆడుతున్న ఏకైక ఆటగాడు కోహ్లీనే కావడం విశేషం. విరాట్ ఇప్పటివరకు ఆడిన 281 మ్యాచ్‌లలో 40.07 సగటుతో, 134.39 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 9218 పరుగులు సాధించి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో 9 అద్భుతమైన శతకాలు, 67 అర్ధ శతకాలు ఉన్నాయి. ముఖ్యంగా 2016 సీజన్‌లో విరాట్ కోహ్లీ 4 సెంచరీలతో కలిపి మొత్తం 973 పరుగులు చేసి సృష్టించిన రికార్డు ఇప్పటికీ ఐపీఎల్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది. ఐపీఎల్ హిస్టరీ గురించి మాట్లాడుకుంటే అందరికంటే ముందుగా వినిపించే పేరు విరాట్ కోహ్లీ. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తరపున 2008 తొలి సీజన్ నుంచి నేటి వరకు ఒకే ఫ్రాంచైజీకి ఆడుతున్న ఏకైక ఆటగాడు కోహ్లీనే కావడం విశేషం. విరాట్ ఇప్పటివరకు ఆడిన 281 మ్యాచ్‌లలో 40.07 సగటుతో, 134.39 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 9218 పరుగులు సాధించి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో 9 అద్భుతమైన శతకాలు, 67 అర్ధ శతకాలు ఉన్నాయి. ముఖ్యంగా 2016 సీజన్‌లో విరాట్ కోహ్లీ 4 సెంచరీలతో కలిపి మొత్తం 973 పరుగులు చేసి సృష్టించిన రికార్డు ఇప్పటికీ ఐపీఎల్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది. హిట్ మ్యాన్ సంచలనాలు.. రోహిత్ శర్మ: ముంబై ఇండియన్స్ జట్టుకు ఐదు ట్రోఫీలను అందించిన విజయవంతమైన నాయకుడు, 'హిట్ మ్యాన్' రోహిత్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. డెక్కన్ చార్జర్స్, ముంబై ఇండియన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించిన రోహిత్.. మొత్తం 290 ఐపీఎల్ మ్యాచ్‌లలో 30.03 సగటుతో 7329 పరుగులు సాధించాడు. మైదానంలో క్లాస్ షాట్లతో అలరించే రోహిత్ ఖాతాలో 2 సెంచరీలు, 49 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కేవలం బ్యాటరుగానే కాకుండా వ్యూహాత్మక కెప్టెన్‌గా కూడా రోహిత్ ఐపీఎల్ చరిత్రలో చెరగని ముద్ర వేశాడు. హిట్ మ్యాన్ సంచలనాలు.. రోహిత్ శర్మ: ముంబై ఇండియన్స్ జట్టుకు ఐదు ట్రోఫీలను అందించిన విజయవంతమైన నాయకుడు, 'హిట్ మ్యాన్' రోహిత్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. డెక్కన్ చార్జర్స్, ముంబై ఇండియన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించిన రోహిత్.. మొత్తం 290 ఐపీఎల్ మ్యాచ్‌లలో 30.03 సగటుతో 7329 పరుగులు సాధించాడు. మైదానంలో క్లాస్ షాట్లతో అలరించే రోహిత్ ఖాతాలో 2 సెంచరీలు, 49 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కేవలం బ్యాటరుగానే కాకుండా వ్యూహాత్మక కెప్టెన్‌గా కూడా రోహిత్ ఐపీఎల్ చరిత్రలో చెరగని ముద్ర వేశాడు. గబ్బర్ పరుగుల ప్రవాహం.. శిఖర్ ధావన్: నిలకడకు మారుపేరైన టీమిండియా ఓపెనర్, 'గబ్బర్' శిఖర్ ధావన్ ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన బ్యాటర్లలో ఒకరిగా నిలిచాడు. ముంబై ఇండియన్స్, డెక్కన్ చార్జర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ వంటి పలు జట్ల తరపున ధావన్ మైదానంలో అదరగొట్టాడు. 222 మ్యాచ్‌లు ఆడిన ధావన్ 30.03 సగటుతో, 127.14 స్ట్రైక్ రేట్‌తో 6769 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 51 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. పవర్‌ప్లేలో జట్టుకు బలమైన పునాది వేయడంలో ధావన్ శైలి ప్రత్యేకం. గబ్బర్ పరుగుల ప్రవాహం.. శిఖర్ ధావన్: నిలకడకు మారుపేరైన టీమిండియా ఓపెనర్, 'గబ్బర్' శిఖర్ ధావన్ ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన బ్యాటర్లలో ఒకరిగా నిలిచాడు. ముంబై ఇండియన్స్, డెక్కన్ చార్జర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ వంటి పలు జట్ల తరపున ధావన్ మైదానంలో అదరగొట్టాడు. 222 మ్యాచ్‌లు ఆడిన ధావన్ 30.03 సగటుతో, 127.14 స్ట్రైక్ రేట్‌తో 6769 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 51 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. పవర్‌ప్లేలో జట్టుకు బలమైన పునాది వేయడంలో ధావన్ శైలి ప్రత్యేకం. విదేశీ వీరుడు.. డేవిడ్ వార్నర్: ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన విదేశీ ఆటగాడిగా ఆస్ట్రేలియా డైనమైట్ డేవిడ్ వార్నర్ నిలిచాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా టైటిల్ అందించిన వార్నర్, ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. వార్నర్ 184 మ్యాచ్‌లలో 40.52 సగటుతో, 139.77 వేగవంతమైన స్ట్రైక్ రేట్‌తో 6565 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో 4 సెంచరీలు బాదిన వార్నర్.. అత్యధికంగా 62 అర్ధ సెంచరీలు సాధించిన ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. విదేశీ వీరుడు.. డేవిడ్ వార్నర్: ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన విదేశీ ఆటగాడిగా ఆస్ట్రేలియా డైనమైట్ డేవిడ్ వార్నర్ నిలిచాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా టైటిల్ అందించిన వార్నర్, ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. వార్నర్ 184 మ్యాచ్‌లలో 40.52 సగటుతో, 139.77 వేగవంతమైన స్ట్రైక్ రేట్‌తో 6565 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో 4 సెంచరీలు బాదిన వార్నర్.. అత్యధికంగా 62 అర్ధ సెంచరీలు సాధించిన ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. నిలకడకు కేరాఫ్ అడ్రస్.. కేఎల్ రాహుల్: ప్రస్తుత తరం అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరైన కేఎల్ రాహుల్ ఈ ప్రతిష్టాత్మక జాబితాలో టాప్-5లో నిలిచాడు. ఆర్సీబీ, సన్‌రైజర్స్, పంజాబ్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల తరపున ఆడిన రాహుల్.. కేవలం 158 మ్యాచ్‌లలోనే 46.04 అద్భుతమైన సగటుతో 5755 పరుగులు రాబట్టాడు. ఐపీఎల్‌లో 6 సెంచరీలు, 44 ఫిఫ్టీలు చేసిన రాహుల్ స్ట్రైక్ రేట్ 138.70 గా ఉంది. ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేయగల సామర్థ్యం, ఇన్నింగ్స్‌ను చక్కగా నడిపించే నైపుణ్యం రాహుల్‌ను ప్రత్యేకంగా నిలుపుతాయి. నిలకడకు కేరాఫ్ అడ్రస్.. కేఎల్ రాహుల్: ప్రస్తుత తరం అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరైన కేఎల్ రాహుల్ ఈ ప్రతిష్టాత్మక జాబితాలో టాప్-5లో నిలిచాడు. ఆర్సీబీ, సన్‌రైజర్స్, పంజాబ్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల తరపున ఆడిన రాహుల్.. కేవలం 158 మ్యాచ్‌లలోనే 46.04 అద్భుతమైన సగటుతో 5755 పరుగులు రాబట్టాడు. ఐపీఎల్‌లో 6 సెంచరీలు, 44 ఫిఫ్టీలు చేసిన రాహుల్ స్ట్రైక్ రేట్ 138.70 గా ఉంది. ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేయగల సామర్థ్యం, ఇన్నింగ్స్‌ను చక్కగా నడిపించే నైపుణ్యం రాహుల్‌ను ప్రత్యేకంగా నిలుపుతాయి.

## చరిత్ర సృష్టించిన పాటిదార్.. ఫాస్టెస్ట్ ఇండియన్



ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ ఓ భారీ ఐపీఎల్ రికార్డు సాధించాడు. లీగ్ చరిత్రలో అత్యంత వేగంగా (50 ఇన్నింగ్స్‌లు) 100 సిక్సర్లు పూర్తి చేసిన భారత ఆటగాడిగా నిలిచాడు. నిన్న (మే 22) ఎస్ఆర్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను బాదిన ఏకైక సిక్సర్‌తో సిక్సర్ల సెంచరీ పూర్తి చేశాడు. గతంలో ఈ రికార్డు సీఎస్‌కే ఆటగాడు శివమ్ దూబె పేరిట ఉండేది. దూబేకు సిక్సర్ల సెంచరీ పూర్తి చేసేందుకు 59 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి. ఓవరాల్‌గా, ఈ రికార్డు విండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ పేరిట ఉంది. గేల్ కేవలం 37 ఇన్నింగ్స్‌ల్లోనే 100 సిక్సర్లు పూర్తి చేశాడు. రెండో స్థానంలో విండీస్‌కే చెందిన ఆండ్రీ రసెల్ ఉన్నాడు. రసెల్‌కు 100 సిక్సర్ల మార్కును తాకేందుకు 47 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి. వీరిద్దరు మాత్రమే ప్రస్తుతం పాటిదార్ కంటే ముందున్నారు. బంతుల పరంగానూ అత్యంత వేగంగా 100 సిక్సర్లు పూర్తి చేసిన ఆటగాళ్ల జాబితాలో పాటిదార్ మూడో స్థానంలోనే ఉన్నాడు. పాటిదార్‌కు ఈ ఘనత సాధించేందుకు 933 బంతులు అవసరం కాగా.. రసెల్ 657 బంతులు, నికోలస్ పూరన్ 884 బంతుల్లోనే ఈ ఘనత సాధించాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ (943) పాటిదార్ తర్వాతి స్థానంలో ఉండటం విశేషం. మ్యాచ్ విషయానికొస్తే.. ఆర్సీబీ ఎస్ఆర్‌హెచ్ చేతిలో 55 పరుగుల తేడాతో పరాజయంపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్ అభిషేక్ శర్మ (56), ట్రవిస్ హెడ్ (26), ఇషాన్ కిషన్ (79), హెన్రిచ్ క్లాసెన్ (51), నితీశ్ కుమార్ రెడ్డి (29 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం భారీ లక్ష్యఛేదనను ఆర్సీబీ కూడా ఘనంగానే ప్రారంభించినా.. ఆతర్వాత ఆ జోరును కొనసాగించలేకపోయింది. ఆదిలో వెంకటేష్ అయ్యర్ (44) మెరుపులు మెరిపించగా.. కోహ్లి (15) విఫలమయ్యాడు. ఆతర్వాత వచ్చిన పడిక్కల్ (21), రజత్ పాటిదార్ (56), కృనాల్ పాండ్యా (41 నాటౌట్), టిమ్ డేవిడ్ (15 నాటౌట్) పర్వాలేదనిపించినప్పటికీ.. లక్ష్యంద మరీ పెద్దది కావడంతో ఆర్సీబీకి ఓటమి తప్పలేదు. నిర్ణీత ఓవర్లలో ఆ జట్టు 4 వికెట్ల నష్టానికి 200 పరుగులకే పరిమితమైంది. ఈ మ్యాచ్‌లో గెలిచినా ఎస్ఆర్‌హెచ్‌కు ఎలాంటి సుఖం లేకుండా పోయింది. పాయింట్ల పట్టికలో మూడో స్థానంతో సరిపెట్టుకొని ఎలిమినేటర్ గండాన్ని తప్పించుకోలేకపోయింది. మొదటి రెండు స్థానాలను ఖరారు చేసుకున్న ఆర్సీబీ, గుజరాత్ క్వాలిఫయర్-1 బెర్త్‌లు సాధించి, అదనపు అవకాశాలు పొందాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఓడినా క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం ఉంటుంది. అదే ఎలిమినేటర్ మ్యాచ్ ఆడాల్సిన జట్ల విషయానికొస్తే.. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు ఇంటిముఖం పడుతుంది. గెలిచిన జట్టు క్వాలిఫయర్-2లోనూ గెలిస్తేనే ఫైనల్‌కు చేరుకుంటుంది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ ఎదుర్కోబోయే జట్టు ఇంకా ఖరారు కాలేదు. ఈ బెర్త్ కోసం రాజస్థాన్, పంజాబ్, కేకేఆర్, ఢిల్లీ పోటీపడుతున్నాయి.

# నీలి చీరలో మృణాల్ అందాల మాయ



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో 'సీత'గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్. తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయమైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్?గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్?లో దూసుకుపోతోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేసింది. రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్?గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది. "దివాలీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్" అనే క్యాప్షన్?తో పండగ శోభను ముందే తీసుకొచ్చింది. ఆమె లుక్?కి, స్టైల్?కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు.మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్?తో ప్రారంభమైంది. 'కుంకుమ్ భాగ్య' వంటి పాపులర్ సీరియల్స్?తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, 'సీతారామం' ఆమె కెరీర్?ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన 'హాయ్ నాన్న'తో మరో క్లాసిక్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం మృణాల్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. హిందీలో 'పూజా మేరీ జాన్', 'సన్ ఆఫ్ సర్దార్ 2' వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్?లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్?ను క్రియేట్ చేసుకుంటోంది. ఆమె అందం, అభినయం, సినిమా సెలక్షన్ చూస్తుంటే ఇండస్ట్రీలో లాంగ్? ఇన్నింగ్స్ ఆడటం ఖాయమనిపిస్తోంది.

# ఐషా శర్మ.. హీటెక్కించేలా గ్లామర్ సెగలు





బాలీవుడ్ బ్యూటీ నేహా శర్మ సోదరిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా, తనదైన స్టైల్, గ్లామర్?తో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది ఐషా శర్మ. అక్కకు ఏమాత్రం తీసిపోని అందంతో సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్?ను క్రియేట్ చేసుకుని, నేటితరం కుర్రాళ్లలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. లేటెస్ట్ గా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. డీప్ నెక్ ఉన్న స్టైలిష్ బ్లాక్ గౌన్?లో ఎంతో కాన్ఫిడెంట్?గా గ్లామరస్ గా కనిపిస్తోంది. ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్‌కి, ఫ్యాషన్ సెన్స్?కి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఫొటోలకు లైకులు, కామెంట్ల రూపంలో తమ అభిమానాన్ని చూపిస్తున్నారు. జాన్ అబ్రహం హీరోగా నటించిన 'సత్యమేవ జయతే' సినిమాతో ఐషా శర్మ బాలీవుడ్?కు పరిచయమైంది. తన తొలి సినిమాతోనే మంచి నటిగా పేరు తెచ్చుకోవడమే కాకుండా, తన అందంతో యూత్?ను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత ఆమె కెరీర్ దూసుకుపోతుందని అందరూ ఊహించారు. అయితే, ఐషా శర్మకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దీంతో ప్రస్తుతం సినిమాలకు కాస్త విరామం ఇచ్చి, కొన్ని మ్యూజిక్ వీడియోలు, వెబ్ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది. మంచి కథతో బలమైన పాత్ర ద్వారా రీ ఎంట్రీ ఇవ్వాలని ఎదురుచూస్తోంది. సినిమాల్లో పెద్దగా కనిపించకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఐషా శర్మ ఎప్పుడూ యాక్టివ్?గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన స్టైలిష్ ఫొటోషూట్లతో అభిమానులకు టచ్?లో ఉంటూ, తన క్రేజ్?ను ఏమాత్రం తగ్గకుండా చూసుకుంటోంది.


# ప్రియుడితో రిలేషన్ కన్ఫర్మ్ చేసిన తారా సుతారియా..



ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు ఎప్పుడు ప్రేమలో పడతారో తెలియదు.. ఎప్పుడు ఆ ప్రేమకు బ్రేకప్ చెప్పుకుంటారో తెలియదు. ఈ క్రమంలోనే తాజాగా మరొక జంట ప్రేమలో పడింది. ఈ విషయాన్ని అధికారికంగా ఇంస్టాగ్రామ్ వేదికగా స్పందిస్తూ పోస్ట్ షేర్ చేసింది. మరి ఆ జంట ఎవరు? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం. ఆ జంట ఎవరో కాదు.. తారా సుతారియా, వీర్ పహారియా.. తాజాగా ఈ జంట మనీష్ మల్హోత్ర నిర్వహించిన దీపావళి బాష్ లో పాల్గొన్నారు. అక్కడ ఈ అందమైన జంట కెమిస్ట్రీ పండగ వైభవాన్ని రెట్టింపు చేసింది. ముఖ్యంగా మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన అందమైన దుస్తులను ధరించి ఫోటోలకు ఫోజులిచ్చారు. ఫోటోల విషయానికి వస్తే.. మనీషా మల్హోత్రా అందంగా డిజైన్ చేసిన లెహంగాను తారా ధరించగా.. వీర్ క్లాసిక్ వైట్ కుర్తా సెట్ లో ఆమెకు పరిపూర్ణంగా పర్ఫెక్ట్ జోడి అనిపించారు. తారా, వీర్ ఒకరికొకరు రొమాంటిక్ యాంగిల్ లో ఫోటోలకు ఫోజులిస్తూ మరింత అందంగా తమ బంధాన్ని రివీల్ చేశారు. మొత్తానికైతే ఈ జంట ఇప్పుడు ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలిసిన అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇకపోతే రొమాంటిక్ చిత్రాలను ఇంస్టాగ్రామ్ లో పంచుకున్న తార అందమైన క్యాప్షన్ కూడా జోడించింది." నిన్న రాత్రి దీపావళి బాష్ లో.. ప్రేమ , వెలుగులతో నిండిన ఈ రాత్రి నా డైనమైటితో మరింత అందంగా మారింది.. హ్యాపీ దీపావళి 2025 " అంటూ క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఈ జంటకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి . అంతేకాదు ఈ ఫోటోలను అటు వీర్ పహారియా కూడా తన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఈ జంట ప్రేమ విషయానికి వస్తే.. ఇద్దరూ రెండు నెలల క్రితమే డేటింగ్ చేయడం ప్రారంభించారు. ఒకరికొకరు తెలుసుకొని.. తమ అభిప్రాయాలు పంచుకొని.. ఇప్పుడు ఎట్టకేలకు తమ ప్రేమను అందరితో పంచుకున్నారు. ఇక తార సుతారియా విషయానికి వస్తే.. తారా గతంలో కరిష్మా , కరీనాకపూర్, రణధీర్ కపూర్ ల బంధువైన ఆధర్ జైన్ తో డేటింగ్ చేసింది. ఆ తర్వాత వీళ్ళిద్దరూ విడిపోయారు. 2025 ఫిబ్రవరిలో తారా స్నేహితురాలు అలేఖా అద్వానీని వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత తార అరుణోదయ్ సింగ్ తో రిలేషన్ కొనసాగించింది. ఇద్దరూ డేటింగ్ లో ఉన్నట్టు వార్తలు వచ్చాయి. కానీ వీరిద్దరూ కేవలం స్నేహితులు మాత్రమే అంటూ రూమర్స్ కి పెట్టారు. మొత్తానికైతే ఈ జంటకు సంబంధించిన ఈ ఫోటోలు ఇప్పుడే సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.




# బ్లాక్ డ్రెస్ లో ఆకట్టుకుంటున్న కరీనాకపూర్!



కరీనాకపూర్.. అద్భుతమైన నటనతోనే కాదు అంతకుమించి గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. ఈ మధ్య ఎక్కువగా సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటున్న కరీనాకపూర్ తాజాగా మరోసారి ట్రెండీ అవుట్ ఫిట్ లో కనిపించి, అందరి దృష్టిని ఆకట్టుకుంది. తాజాగా బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో దర్శనమిచ్చిన కరీనాకపూర్.. అందులో తన అందాలను హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ముఖ్యంగా ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. కరీనాకపూర్ కెరీర్ విషయానికి వస్తే.. 1980లో ప్రముఖ నటుడు రణధీర్ కపూర్, బబిత దంపతులకు ముంబై, మహారాష్ట్రలో జన్మించింది. ఈమె చెల్లెలు ఎవరో కాదు ప్రముఖ హీరోయిన్ కరిష్మా కపూర్. బాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషకం తీసుకుంటున్న హీరోయిన్ గా పేరు సొంతం చేసుకున్న కరీనాకపూర్.. 2000 సంవత్సరంలో వచ్చిన హిందీ సినిమా రెఫ్యూజీ ద్వారా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. 2001లో చారిత్రాత్మక చిత్రం అశోకలో కూడా నటించింది. కానీ అదే ఏడాది వచ్చిన కభీ ఖుషి కభీ ఘమ్ అనే సినిమాలో నటించి, మంచి బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో కరీనాకపూర్ కి కూడా మంచి క్రేజ్ లభించింది. అయితే ఈ సినిమా కమర్షియల్ గా విజయం సాధించడంతో ఆ తర్వాత అన్నీ కూడా ఒకేలాంటి పాత్రలు చేసింది. దీంతో కొన్ని చిత్రాలు పెద్దగా ఆడలేదు. ఫలితంగా విమర్శలు కూడా ఎదుర్కొంది. అయితే





2004 సంవత్సరం ఈమె కెరీర్ కు మైల్స్టోన్ అనే చెప్పుకోవాలి. ఆ ఏడాది వచ్చిన చమేలీ, దేవ్ వంటి చిత్రాలు ఈమెకు మంచి విజయాన్ని అందించాయి. ఈ సినిమాలతో పాటు ఓంకార అనే చిత్రంలో ఈమె తన నటనతో అందరినీ అబ్బురపరిచింది. దీంతో విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇకపోతే కరీనా కపూర్ నటి మాత్రమే కాదు సహా రచయిత కూడా. హీరోయిన్ గా స్టేజ్ పెర్ఫార్మర్ గా పేరు సొంతం చేసుకున్న ఈమె.. మూడు పుస్తకాలకు సహా రచయితగా పనిచేసింది. అందులో ఒకటి తన జీవిత చరిత్ర కాగా.. మరో రెండు పోషక విలువలకు సంబంధించిన పుస్తకాలకు ఆమె సహరచయితగా పనిచేశారు. అంతర్జాతీయ బ్రాండ్ గ్లోబల్స్ తో కలిసి సొంతంగా ఒక బట్టల బ్రాండ్ ను కూడా ప్రారంభించింది కరీనాకపూర్. కరీనాకపూర్ ఎక్కువగా హిందీలోనే సినిమాలు చేస్తూ అక్కడే సెటిల్ అయిపోయింది. ఈమె ప్రముఖ బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ను ప్రేమించి వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే అప్పటికే సైఫ్ అలీఖాన్ కి అమృత సింగ్ తో వివాహం జరిగి , ఇద్దరు పిల్లలు జన్మించిన తర్వాత ఆయన విడాకులు తీసుకున్నారు 2012లో కరీనాకపూర్ ను వివాహం చేసుకున్నారు.

# ఫ్లాప్స్‌తో హ్యాట్రిక్.. పాపం జాన్వీ ఇప్పుడేం చేస్తోంది?





జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి ఏళ్లకు ఏళ్లు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు కమర్షియల్ బ్రేక్ దక్కించుకోలేక పోయింది. ఏడు సంవత్సరాల్లో జాన్వీ కపూర్ నటించిన చాలా సినిమాలు హిందీ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో జాన్వీ కపూర్ పాత్రల గురించి మాట్లాడుకోవడం మనం చూశాం. కానీ ఆయా సినిమాలు కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రం మనం చూడలేక పోయాం. ఆమె కేవలం గ్లామర్ వల్ల ఆఫర్లను సొంతం చేసుకుంటుంది. నెపో కిడ్ కావడం వల్ల కూడా కొన్ని సినిమా ఆఫర్లు ఆమె తలుపు తడుతున్నాయి. ఇప్పటికే బాలీవుడ్‌లో ఆమెపై ఆసక్తి తగ్గింది. పెద్ద సినిమాల్లో ఆమెకు కనీసం ఆఫర్లు రావడం లేదు, చిన్నా చితక సినిమా ఆఫర్లు మాత్రమే ఆమె తలుపు తడుతున్నట్లుగా తెలుస్తోంది. అందుకే ఆమె ఈ మధ్య కాలంలో జాన్వీ కపూర్ హిందీ సినిమాలకు కమిట్ కాలేదని అంటున్నారు.

జాన్వీ కపూర్ బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్

కెరీర్ ఆరంభం నుంచి జాన్వీ కపూర్ సినిమాలు సెట్స్ పై ఉండగానే కొత్త సినిమాలను చేయడం పనిగా పెట్టుకుంది. కానీ జాన్వీ కపూర్ ఇప్పుడు మాత్రం ఒక్క సినిమాకు సైన్ చేయలేదు. ప్రస్తుతం ఆమె చేస్తున్న తెలుగు సినిమా పెద్ది మాత్రమే సెట్స్ పై ఉంది. అది కాకుండా అల్లు అర్జున్ - అట్లీ కాంబో మూవీలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందని అంటున్నారు. ఆ సినిమాపై అధికారిక ప్రకటన రాలేదు. అది కాకుండా మరే సినిమా గురించి ప్రచారం లేదు, ప్రకటన లేదు. అందుకే జాన్వీ కపూర్ గురించి సోషల్ మీడియాలో ముఖ్యంగా బాలీవుడ్ ప్రేక్షకులు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నెట్టింట ఆమె షేర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి, కానీ ఆమె సినిమాలు మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోవడం విచారకం. బాలీవుడ్‌లో జాన్వీ కపూర్ కెరీర్ నిలబడాలి అంటే ఒక సాలిడ్ సక్సెస్ అవసరం ఖచ్చితంగా ఉంది.

రామ్ చరణ్ పెద్ది సినిమాలో జాన్వీ కపూర్

ఈ ఏడాది జాన్వీ కపూర్ నటించిన మూడు హిందీ సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో మొదటగా హోమ్ బౌండ్ సినిమా నిలిచింది. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా చాలా నమ్మకంతో పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ వచ్చింది. పరమ్ సుందరి సినిమాలో జాన్వీ కపూర్ అందంతో పాటు, సినిమా ప్రమోషన్ సమయంలో విడుదల చేసిన వీడియోల కారణంగా అంచనాలు పెరిగాయి. కానీ సినిమా అంచనాలను అందుకోవడంలో పూర్తిగా విఫలం అయింది. సినిమా కోసం జాన్వీ చేసిన రెయిన్ డాన్స్ బూడిదలో పోసిన పన్నీరు అయింది. పరమ్ సుందరి ఒక పక్కా కమర్షియల్ రొమాంటిక్ మూవీ అని అంతా నమ్మకంగా ఉన్నారు. కానీ సినిమా విషయంలో అందరి అంచనాలు తారు మారు అయ్యాయి. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్గా నిలిచింది.

సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి సినిమా..

ఇక ఈ ఏడాది చివరగా సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి సినిమాతో వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మినిమం వసూళ్లు రాబట్టలేకపోయింది. తులసీ కుమారి పాత్రలో జాన్వీ కపూర్ చాలా అందంగా కనిపించింది. కానీ ఆమెకు సినిమా కమర్షియల్ బ్రేక్‌ను తెచ్చి పెట్టలేదు. ఈ ఏడాదిలో ఏకంగా మూడు ఫ్లాప్స్ తో హ్యాట్రిక్ పడ్డ జాన్వీ కపూర్ బాలీవుడ్ సినిమాలకు బ్రేక్ తీసుకోవాలని భావిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కమిట్ అయిన రెండు సినిమాలను సైతం ఆమె అగ్రిమెంట్ చేసుకోకుండా క్యాన్సల్ చేసిందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ సినీ కెరీర్‌ను బోనీ కపూర్ సెట్ చేసేందుకు రెడీ అవుతున్నాడని, అందుకోసం బోనీ కపూర్ స్వయంగా కథలు వింటున్నాడని అంటున్నారు. బోనీ కపూర్ నిర్మాణంలో జాన్వీ కపూర్ సినిమా ఉండే అవకాశం ఉంది. అది వచ్చే ఏడాదిలో వస్తుందా లేదా అని తెలియాల్సి ఉంది. 2026 లో జాన్వీ కపూర్ పెద్దితో కాకుండా మరే సినిమాతో రాకపోవచ్చు అని ఆమె సన్నిహితులు ఆఫ్ ది రికార్డ్ చెబుతున్నారు. ఈసారి హిందీలో వస్తే జాన్వీ కపూర్ గట్టిగా రావాలని ప్రయత్నాలు చేస్తుందట. ఆమె ప్రయత్నాలు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# ప్రభాస్.. పోటీ పడడం ఎవరి వల్ల కాదేమో!



ప్రభాస్.. ఇది పేరు కాదు బ్రాండ్ అనే చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఆయన వ్యక్తిత్వానికి ఫిదా అవ్వని వారు బహుశా ఉండరు. ముఖ్యంగా ఇండస్ట్రీలో ప్రతి ఒక్కరూ డార్లింగ్ ను ఎప్పుడూ కొనియాడుతూనే ఉంటారు. ఎలాంటి మచ్చ లేకుండా కొన్నేళ్లుగా ఇండస్ట్రీలో దూసుకుపోతున్నారు. సైలెంట్ గా తన పని చేసుకుంటూ ముందుకెళుతున్నారు. మాటలు తక్కువ.. పని ఎక్కువ చేస్తుంటారు. ప్రముఖ నటులు దివంగత కృష్ణంరాజు వారసుడిగా 23 ఏళ్ల క్రితం ఈశ్వర్ సినిమాతో ప్రభాస్ తెరంగేట్రం చేయగా.. డెబ్యూతోనే సూపర్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత వర్షం మూవీతో టాలీవుడ్ లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ఛత్రపతి మూవీతో బాక్సాఫీస్ ను షేక్ చేశారు. అప్పుడే టాప్ హీరోల లిస్ట్ లోకి వెళ్లిపోయిన ఆయన.. బాహుబలి-1తో పాన్ ఇండియా స్టార్ అయ్యారు. తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ప్రభాస్.. ఆ లెవెల్ లోనే ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. బాహుబలి-2తో మరోసారి అదరగొట్టారు. అందనంత ఎత్తుకు వెళ్లారని చెప్పాలి. అలా రెమ్యునరేషన్, మార్కెట్, ఫ్యాన్ బేస్ సహా అన్ని విషయాల్లో మిగతా హీరోలకు గట్టి పోటీ ఇస్తున్నారు. అయితే ప్రభాస్ బ్రాండ్ వాల్యూ కమ్ మార్కెట్ రోజురోజుకూ పెరుగుతోంది. ఇప్పుడు లైనప్ లో ఐదు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. వాటిలో రెండు ఇప్పటికే నిర్మాణంలో ఉన్నాయి. మిగతావి మరికొద్ది రోజుల్లో స్టార్ట్ కానున్నాయి. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే సమయంలో ఆయన ఇప్పుడు ఫౌజీ షూటింగ్ లోనూ డార్లింగ్ పాల్గొంటున్నారు. ఆ మూవీ కూడా వచ్చే ఏడాది థియేటర్స్ లో రిలీజ్ కానుంది. వాటితోపాటు స్పిరిట్, కల్కి-2, సలార్-2 వంటి బడా సినిమాలు ప్రభాస్ లైనప్ లో ఉన్నాయి. అయితే మొత్తంగా ఆ ఐదు ప్రాజెక్టుల విలువ 4000 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. రూ.6 వేల కోట్ల మార్కెట్ చేయవచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఎందుకంటే ఇప్పటికే ఆయా ప్రాజెక్టులపై ఉన్న హైప్ చూస్తుంటే.. ప్రతి మూవీ దాదాపు 700 నుంచి 1000 కోట్ల రూపాయలను కచ్చితంగా వసూలు చేసే అవకాశం ఉంది. అదనంగా నాన్ థియేట్రికల్ రైట్స్ కూడా ఉంటాయి. కాబట్టి మార్కెట్ విషయంలో ప్రభాస్ తో పోటీ పడటం కష్టమే.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176